

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
మంగళవారం
09
మే 2023





సెక్యూరిటీ చెక్ పోస్ట్ ప్రారంభం

తగు జాగ్రత్తలు తీసుకోవాలి : సింగరేణి జీఎం



నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ లో కొత్తగా నిర్మించిన చెక్ పోస్టను భూపాలపల్లి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ప్రతి వెహికల్ ఇన్ అవుట్ విధిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్, డీజీఎం సివిల్ సత్యనారాయణ, ఇంజనీర్ విశ్వనాథ్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, సర్వేర్ జనార్దన్, కుమార్‌స్వామి, ఇంజనీరు మోహన్‌రెడ్డి, వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కష్ణ, వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్. పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజల సమస్యలకు సంబంధించిన 65 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధితశాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత, డిఆర్‌డిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం ప్రణాళికలో సాగు పెంపునకు కసరత్తు

వరి, మొక్కజొన్న పెంపు పత్తి తగ్గుదల..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లాలో వానాకాలం సాగు ప్రణాళికను జిల్లా వ్యవసాయాధికారులు రూపొందించారు. గత ఏడాది వానాకాలం ప్రణాళికకు అదనంగా పలు పంటల సాధారణ సాగు విస్తీర్ణం పెంచుతూ నూతన ప్రతిపాదనలు చేశారు. జిల్లాలోని 14 మండలాల్లో వివిధ పంటల సాగు విస్తీర్ణం 2023 వానాకాలంలో పెంచేలే కసరత్తు చేస్తున్నారు. వరి సాగును పెంచడానికి నిర్ణయించారు. 2022 వానాకాలంలో 2లక్షల40వేల8 ఎకరాల నుండి 2023 వానాకాలం సాధారణ సాగును 2లక్షల42వేల ఎకరాలకు పెంచనున్నారు. గత వానాకాలం సాధారణ సాగు కంటే ఈ వానాకాలం సాగులో 2వేల ఎకరాల సాగును పెంచడానికి రంగం సిద్ధం చేశారు. ఇందులో ప్రధానంగా వరి, మొక్కజొన్న సాగును పెంచి పత్తిని తగ్గించడానికి నిర్ణయం తీసుకున్నారు. నూనె గింజలు, పప్పు ధాన్యాల సాగును కూడా పెంచడానికి ఇందుకనుగుణంగా రైతులను వీటి సాగుకు ప్రోత్సహించడానికి ఈ వానాకాలం ప్రణాళికను రూపొందించారు. ఇదంతా క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారులు, విస్తీర్ణాధికారులు సమగ్రంగా రైతుల్లో అవగాహన పెంచితేనే సాధ్యమవుతుంది. హన్మకొండ జిల్లాలో పత్తి సాగు ప్రతియేటా రైతులు పెంచుతూనే వున్నారు. పత్తి సాగును జిల్లాలో 2 వేల ఎకరాల మేరకు తగ్గించడమనేది అంత సులభం కాదు. ఇది వ్యవసాయాధికారులకు సవాల్‌గానే భావించాల్సి వుంటుంది.

హన్మకొండ జిల్లాలో 2022 వానాకాలం సాగుకు అదనంగా సుమారు 2 వేల ఎకరాల సాధారణ సాగును పెంచడానికి ఈ వానాకాలం సాగు ప్రణాళికలో లక్ష్యాన్ని ఖరారు చేశారు. ప్రధానంగా ఈసారి పత్తి సాగును 2 వేల ఎకరాల మేరకు తగ్గించాలని, వరి, మొక్కజొన్న సాగును పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. వరిని, మొక్కజొన్న సాగును పెంచినా, పత్తి సాగును తగ్గించడం అంత ఆషామాషి కాదు. రైతులను ఈ మేరకు ఏ మేరకు వ్యవసాయాధికారులు నచ్చచెబుతారన్నది ఆసక్తికరంగా మారింది. జిల్లాలో 14 మండలాలున్నాయి. అన్ని మండలాల్లోనూ పత్తిని గణనీయంగా పండిస్తారు. వరి గత వానాకాలం సాధారణ సాగు విస్తీర్ణం 1,47,980.76 ఎకరాలు కాగా ఈసారి వానాకాలంలో 1,50,000 ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెంచడానికి రంగం సిద్ధం చేశారు. మొక్కజొన్న 4,012 ఎకరాల నుండి 6 వేల ఎకరాలకు పెంచనున్నారు. పత్తిని 87 వేల 99 ఎకరాల నుండి 85 వేల ఎకరాలకు తగ్గించనున్నారు. పత్తికి సంబంధించి 765 క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతున్నాయి. నూనె గింజల సాగుకు సంబంధించి 262 ఎకరాల నుండి 300 ఎకరాలకు పెంచనున్నారు. పప్పు ధాన్యాల పంటలను 654 ఎకరాల నుండి 700 ఎకరాలకు పెంచాలని ప్రతిపాదించారు.



వరి సాగును 2,120 ఎకరాల పెంపు

గత వానాకాలం ప్రణాళికకు అదనంగా వరి సాగును 2,120 ఎకరాలు అదనంగా సాగు చేయాలని 2023 వానాకాల ప్రణాళికలో వ్యవసాయాధికారులు నిర్ణయించారు. గత ఏడాది వానాకాలంలో వరి సాగు విస్తీర్ణం 1 లక్షా 47 వేల 980 ఎకరాలు కాగా, ఈ వానాకాలం ప్రణాళికలో వరి సాగును 1 లక్షా 50 వేల ఎకరాలకు పెంచాలని నిర్ణయించారు. మొక్కజొన్న గత సాగు 4 వేల ఎకరాలలో సాగు చేయగా, దీని సాగును 6 వేల ఎకరాలకు పెంచాలని భావిస్తున్నారు.

పత్తి సాగు తగ్గుదల..

జిల్లాలో ప్రతియేటా పత్తి సాగు గణనీయంగా పెరుగుతుంది. ఈ వానాకాలం ప్రణాళికలో సుమారు 2 వేల ఎకరాల మేరకు పత్తి సాగును తగ్గించడానికి వ్యవసాయాధికారులు కృషి చేయనున్నారు. గత వానాకాలం పత్తి 87 వేల 99 ఎకరాల్లో సాగు చేయగా, 2023 వానాకాలం ప్రణాళికలో 85 వేల ఎకరాలకు తగ్గించనున్నారు. ఈ 2 వేల ఎకరాలలో వరి సాగును పెంచడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

అవగాహన పెంచడమే..

రైతుల్లో అవగాహన పూర్తిస్థాయిలో పెంచగలిగితేనే వానాకాలం ప్రణాళికలో పేర్కొన్న లక్ష్యాల మేరకు సాగును పెంచడం కాని, తగ్గించడం కాని చేయగలుగుతారు. క్షేత్రస్థాయిలో లక్ష్యాలు సాధించాలంటే వ్యవసాయ శాఖలో మండలస్థాయిలో వ్యవసాయాధికారులు, క్లస్టర్‌లలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే సాధ్యమవుతుంది. ఈ మేరకు 2023 వానాకాలం ప్రణాళిక విజయవంతానికి కృషి చేయనున్నట్లు హన్మకొండ జిల్లా వ్యవసాయాధికారి రవీందర్‌సింగ్ 'నవతెలంగాణ'కు తెలిపారు.

'నవతెలంగాణ' సర్క్యులేషన్ పెంపుదలకు కృషి చేయాలి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య.



నవతెలంగాణ - మట్టెవాడ

రాజకీయ సాంస్కృతిక సామాజిక రంగాలలో మార్పునకు నాంది పలికుతూ ప్రజా సమస్యలను వెలికి తీస్తూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న నవతెలంగాణ పత్రికను మరింత ఎక్కువగా ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత సీపీఐ(ఎం) కార్యకర్తలపై ఉన్నదని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా ఉర్సులోని రఘునాథ్ భవన్‌లో ఈసంపెల్లి బాబు అధ్యక్షతన జరిగిన నవతెలంగాణ సర్క్యులేషన్ క్యాంపెయిన్ కార్యక్రమంలో నాగయ్య మాట్లాడారు. పార్టీ ప్రజలతో కలిసి చేసే పోరాటాలను నవ తెలంగాణ పత్రిక ప్రజల్లోకి తీసుకు వెళ్లే విషయం ప్రతి కార్యకర్తకు తెలుసన్నారు. నవ తెలంగాణ సర్క్యులేషన్ విషయంలో కొంత అలసత్వం ప్రదర్శిస్తున్నట్లుగా కనిపిస్తుందని అన్నారు. పత్రిక సర్క్యులేషన్ పెంచే విషయంలో అశ్రద్ధ చూపెట్టొద్దని అన్నారు. పాలకుల పొరపాట్లను ఎత్తిచూపే పత్రికల స్వేచ్ఛను హరిస్తున్నట్లు తెలిస్తే పోరాడేందుకు ముందుండాలని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పత్రికల స్వేచ్ఛను హరిస్తుందని అన్నారు. విప్లవ పార్టీలకు భావజాలం పట్ల కచ్చితంగా ఉంటేనే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోగలమని అన్నారు. అందుకు నవతెలంగాణ ఒక ఆయుధంగా మనకు ఉందని అన్నారు. మతోన్మాదంతో డబుల్ ఇంజన్ సర్కారు అంటూ మభ్యపెడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను వంచించడానికి వస్తున్న బిజెపి చేసే పనులపై పార్టీ పోరాడుతున్న సంఘటనలకు ప్రజల్లోకి తీసుకు వెళ్లే పత్రికను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం నవతెలంగాణ జనరల్ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించే దశలో పాలకులు తెచ్చే సమస్యలపై ప్రజా గొంతుకగా నవ తెలంగాణ రచనలను కొనసాగిస్తుందని అన్నారు. పత్రికను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కమ్యూనిస్టులు సహకరించాలని కోరారు. పత్రిక ప్రచురణతోపాటు రవాణా తదితర ఖర్చులకు రూ.16 అవుతున్నప్పటికీ ప్రజలపై భారం వేయకుండా కేవలం రూ.6.50కే పత్రికను ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. సర్క్యులేషన్ పెంపుదలకు కమ్యూనిస్టులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, కమిటీ సభ్యులు మాలోతు సాగర్, అకినపల్లి యాదగిరి, బషీర్, రత్నం, నవతెలంగాణ ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసాగర్, సర్క్యులేషన్ ఇన్‌చార్జి శ్రీనివాస్, వరంగల్ జిల్లలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

గుడిసెలకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని దుండగులు

సందర్శించిన సీపీఐ(ఎం) జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హన్మకొండ

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వేసిన గుడిసెలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటన చోటు చేసుకుంది. హన్మకొండ హంటర్ రోడ్డులో 964 సేర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో గత 4 నెలల కిందట ఇల్లులేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో మూడు గుడిసెలు అంటుకోవడంతో చుట్టు పక్కల ఉన్న గుడిసేవాసులు సకాలంలో స్పందించి మంటలు ఆర్పేశారు. దీంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటనపై సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ సందర్శించి మాట్లాడారు. రాత్రి ఘటనలో గుడిసెల్లో చంటి పిల్లలతో నిద్రిస్తున్న కుటుంభ సభ్యులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములను పలువురు ప్రైవేటు వ్యక్తులు కబ్జాలు చేస్తుండగా మరోవైపు నిరాశ్రయులైన నిరుపేదలు తమకు ప్రభుత్వం ఆవాసం కల్పించి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కొంతకాలంగా పోరాడుతున్నారని అన్నారు. అయినా పాలకులు పట్టించుకోకపోవడం వల్లే నిలువ నిడలేని పేదలు గుడిసెలు వేసుకుంటే వాటిని కాల్చివేసేందుకు కుట్ర చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఈ భూమి నుంచి తమను వెళ్ళగొట్టే పనిలో భాగంగానే ఇదంతా జరిగిందని, మమ్మల్ని భయపెట్టేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన భయపడేది లేదన్నారు. అలాగే ఈ భూమి ని విడిచివెళ్లే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, కంచర్ల కుమరస్వామి, దూడపాక



రాజేందర్, సోమిల కిషోర్, అలకుంట్ల మల్లయ్య, భారతి, రాజక్క పాల్గొన్నారు.



వీవోఏల నిరవధిక సమ్మె @ 22వ రోజు

మానవహారం చేపట్టి వినూత్న నిరసన

నవతెలంగాణ-గార్ల

డ్వాక్ర పొదుపు సంఘాల్లో కీలకపాత్ర పోషిస్తున్న వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి నెలకు 26వేల రూపాయల వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ రాణి డిమాండ్ చేశారు. వివోఎల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి పట్టణ పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే వివోఏల సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ కషి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకురాలు సిహెచ్. మౌనిక, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి ఉమా, వినోద,అనిత,మనోహర్,శారద, కల్పన,లక్ష్మీ, జ్యోతి,సునీత, స్వర్ణ, స్వాతి, వీరలక్ష్మి,శ్రీజ, వెంకటలక్ష్మీ,వెంకటేష్, సురేష్,అరుణ,విజయ,విజయ్ కుమార్,సైదులు తదితరులు ఉన్నారు.



సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు

నెల్లికుదురు : వీవోఏల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించకుంటే అందరం కలిసి అవసరమైతే మహిళా సంఘాలతో ఉద్యమాలు చేపడతామని వివోఎల సంఘం మండల అధ్యక్షుడు, నిరవధిక సమ్మె కన్వీనర్ హనుమంతు హెచ్చరించారు. మండల కేంద్రంలో వారు చేపట్టిన నిరవధిక సమ్మెకు 22వ రోజు సోమవారం కార్యాచరణ పై సమీక్షించుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ స్థాయిలో మహిళా సంఘాల అభివద్ధికి గ్రామ అభివద్ధికి మా వివో ఏలు కషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల పనులు కూడా వివోఏలతోనే చేయించుకుంటున్నారన్నారు. రూ.3900 వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాధిక, కవిత, వీరలక్ష్మి, శారద నసిహత్ బేగం,హైమావతి, బండి మంజుల , రాము, పెరుమళ్ళ మంజుల, ఆదిలక్ష్మి యాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



5గురు ఎస్సైల బదిలీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఐదుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మట్టెవాడ ఎస్సైగా పనిచేస్తున్న బి. శంకర్‌నాయక్‌ను జఫర్‌గఢ్‌కు, జఫర్‌గఢ్‌లోని బి. మాధవ్‌ను విఆర్‌కు, జనగామ ఎస్సైగా పనిచేస్తున్న సిహెచ్. రఘుపతిని రఘునాథపల్లికి, నర్మెట్టలోని షేక్ జానీ పాషాను నెక్కొండకు, నెక్కొండలో పనిచేస్తున్న సీమా పర్వీన్‌ను విఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులిచ్చారు.




రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కంపెటిరాజయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కంపేట రాజయ్య కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకరను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో గత 15-20సంవత్సరాల నుండి రెండో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం గుర్తించి పిఆర్సి ప్రకారం కనీస వేతనం ఇవ్వాలన్నారు. పెండింగ్ ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని, వ్యాక్సిన్, యూనిఫామ్ అలవెన్స్ 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నరీ సెలవులు ఇవ్వాలన్నారు. నైట్ డ్యూటీలు రద్దు చేయాలని, వీరిని బదిలీకి అవకాశం కల్పించాలన్నారు. ఫీల్డ్ డ్యూటీ చేస్తున్న వారికి ఎఫ్‌టిఏ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రెండవ ఏఎన్ఎం లు సునీత, సుమలత, పద్మ,శ్రీలత,సులోచన రజిత స్వరూప, సంధ్య, రాధ, లక్ష్మి, శోభలత, షబీద, కళావతి, అనసూర్య, రజిత,విజయ,పార్వతి, పోచమ్మ, జ్యోతి, మహేశ్వరి, గీత, స్వాతి, కష్ణవేణి,శ్రీలత, స్వర్ణలత,రజిత, దినా, కళావతి, భాగ్యలక్ష్మి,సదాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



రెగ్యులర్ చేయాలి : సీఐటీయూ

ములుగు : వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఏంలను యథా విధిగా రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ వైవి గణేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రత్నం రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 30 న నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా 5544 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ జీవో 38ని విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో వైద్య ఆరోగ్య శాఖలోని మెజారిటీ కాంట్రాక్ట్ ఉద్యోగులైన రెండో ఏఎన్ఏం లను రెగ్యులర్ చేయకుండా తీరని అన్యాయం చేశారని అన్నారు. రెండవ ఏఎన్ఎంలు, గత 15-23 సంవత్సరాల నుండి క్షేత్ర స్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. 11వ పిఆర్సీ ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని అన్నారు. ధర్నాల తర్వాత ప్రభుత్వ స్పందనను బట్టి దశల వారి ఆందోళన పోరాటాలు, అవసరమైతే నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని అన్నారు. రెండవ ఏఎన్ఏంలు సరోజన, కన్యాకుమారి, లలిత, సుజాత, ఆదిలక్ష్మి, సూర్య కుమారి, రాజ్యలక్ష్మి శ్రీలత, నర్సమ్మ, తిరుమల, కవిత, సమ్మక్క,వెంకట రమణ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-చిట్యాల

గ్రామాల అభివద్ధి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జూకల్ గ్రామంలో 60 లక్షల రూపాయలతో చేపడుతున్న పలు అభివద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామంలో 30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ నేతత్వంలో ప్రతి గ్రామాన్ని అన్ని హంగులతో అభివద్ధి పరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జూకల్ గ్రామంలో మన ఊరు మనబడిలో భాగంగా పాఠశాలను మౌలిక వసతులు అదనపు తరగతి గదులతో సంపూర్ణంగా అభివద్ధి చేయడం జరిగిందని తెలిపారు. నేడు గ్రామంలో 30 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ప్రారంభించామన్నారు. 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. గ్రామంలో పది లక్షల రూపాయలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశామన్నారు. జూకల్ గ్రామంలో అనేక అభివద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు అంతర్గత సీసీ రోడ్లు పాఠశాలకు అదనపు గదులు సైన్స్ ల్యాబ్ రైతు వేదిక అనేక అభివద్ధి కార్యక్రమాలతో గ్రామం అభివద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవసరాలు తెలుసుకొని వారికి అనువుగా ఉండే అభివద్ధి కార్యక్రమాల పనులను చేపడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల అభివద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వానికి ప్రజలంతా రుణపడి ఉండాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ నూతన భవనం కోసం స్థలాన్ని కొని దానం చేసిన దాతల్ని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రజలు ముందుకు రావాలని తమ గ్రామాన్ని తామే అభివద్ధి చేసుకొని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, పిఏసిఎస్ డైరెక్టర్లు పోరెడ్డి సుదర్శన్ రెడ్డి, మహేందర్, ఎంపీటీసీ జంబుల తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రైతు సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు పండించిన ధ్యానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని తేమ శాతం లేకుండా నాణ్యతతో తీసుకురావాలన్నారు. కేంద్రం ప్రకటించిన మొక్కజొన్న మద్దతు ధరను టీఎస్ మార్క్ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. గ్రామాల్లో మధ్య దళారులకు వరి మొక్కజొన్న అమ్మి రైతులు నష్టపోవద్దని అన్నారు. ప్రభుత్వమే మద్దతు ధరతో మొక్కజొన్నను కొనుగోలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో మొక్కజొన్న మద్దతు ధర పడిపోయిందని, రైతుల ముసుగులో కొందరు నాయకులు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. సీఎం కేసిఆర్ రైతుల పక్షపాతి అని రైతులను రాజు చేయడమే సీఎం లక్ష్యమన్నారు. ఎంపీపీ లక్ష్మీ రవి జెడ్పిటిసి విజయ, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మహేందర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ సంతోష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి స్థానిక సర్పంచ్ నిషిధ్ధర్ రెడ్డి, ఎంపీటీసీ సుమలత బిక్షపతి, బిఆర్ఎస్ రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు రాజేందర్ సీనియర్ నాయకులు ఉమేష్ గౌడ్, రేగొండ టౌన్ అధ్యక్షులు బిక్షపతి, సర్పంచులు రంజిత్ తిరుపతిరెడ్డి , నీల నీలాంబరం, ఎంపీటీసీలు శ్రీధర్, ప్రతాపరెడ్డి, నాయకులు లింగారెడ్డి అశోక్ రెడ్డి , అజయ్ పాల్గొన్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-గణపురం

రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బుర్రకాయల గూడెంలో ఓడి సి ఎం ఎస్. కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్, కాలియా రజిత బాబు,



సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, మంద అశోక్ రెడ్డి, నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి, వడ్లకొండ నారాయణ గౌడ్, గుజ్జ గంగాధర్ రావు, బోయిని సాంబయ్య పబ్బ రవీందర్ గౌడ్, ముప్పిడి శంకర్, సునీత, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
మంగళవారం 09 మే 2023





సంక్షిప్త వార్తలు............



15 నుండి మండలస్థాయి సీఎం కప్ పోటీలు

నవతెలంగాణ-గణపురం

ఈనెల 15 నుండి17 వరకు మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు డిఆర్‌డిఓ పిడి పురుషోత్తం అన్నారు. సోమవారం క్రీడా మైదానాన్ని తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి, ఎస్సై అభినవ్. ఎంపీటీసీ మోటాపోతుల శివశంకర్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఆసక్తి గల క్రీడాకారుల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈనెల 15 నుంచి 17 వరకు తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ పోటీలను మండల స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. మండల అధికారులు సమన్వయంతో ప్రజా ప్రతినిధులతో కలిపి మండల స్థాయిలో క్రీడలను విజయవంతం చేయాలన్నారు. రన్నింగ్, కబడ్డీ, కోకో,వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అధికారులు సమన్వయంతో క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం మండల పీటీలు ఎండి రియాజ్, కే సరిత, ఆర్ సృజన,ఎండి అంజాద్ పాషా 9908301400, 9505765822, 8184863246 9989920529లో సంప్రదించాలన్నారు.



'రాజ్యాంగ గ్రంధాన్ని ఉచితంగా అందించాలి'

నవతెలంగాణ-గణపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని తహసిల్దార్ సతీష్‌కుమార్‌కు సోమవారం డీఎస్‌పి నాయకులు కండె రవి, జితేందర్ .ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగం అని, అలాంటి గ్రంధాన్ని ప్రతి పౌరుడు చదవడం వల్ల దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రాజ్యాంగ గ్రంథం పట్ల 90శాతం మందికి అవగాహన లేకపోవడం వల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైందన్నారు. కుర్రి స్వామి. రఘు నాగేందర్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



ఎదురెదురుగా ఢీకొన్న కారు, బైక్

• ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-చిట్యాల

ఎదురెదురుగా కారు, బైకు ఢీకొన్న ఘటనలో బైకుపై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్ర శివారు పోలిస్‌స్టేషన్ సమీపంలో సోమవారం జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కమలాపురం మండలం గూడూరు గ్రామానికి చెందిన పింగిలి రామిరెడ్డి, లావణ్య జడలుపేట గ్రామానికి వెళ్లి వెళ్తుండగా గ్రామ పోలిస్ స్టేషన్ సమీపంలో కారు బైక్ ఢీకొని ఇద్దరికీ గాయాలయ్యాయి. వెంటనే గాయాలపాలైన వారిని 108లో చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు.



భగీరథ పైప్‌లైన్ పనులను ఏఈ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ మరమ్మత్తు పనులను సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఏఈ వినయ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. పంపు ఆపరేటర్ కుతుబొద్దీన్‌కు మరమ్మత్తు పనులను కొనసాగించుటకు సలహాలు, సూచనలు అందించారు. సర్పంచ్ స్వీయ పర్యవేక్షణలో పైపులైన్ లీకేజీ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ- కాటారం

పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని ఆదేశాలతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు కుడుదుల రాజబాపు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని అన్నారు. నిరుపేదలకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని నిధులైన వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వాల హయంలో అయిన వారికే పథకం వర్తించేదని, పేదవారికి పథకం గురించి తెలియదని విమర్శించారు. పేట సుప్రజకు రూ.12000, అరిగెల మాధవికి రూ.25000, మాదర వేణి మల్లయ్యకు రూ.18000, కంకణాల సాయికుమార్ మహేష్‌కు రూ.18000 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ బండం రాజమణి లక్ష్మణ్, బాసాని రవి, ఎల్లయ్య, జిల్లాల శంకర్, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ వద్ద వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద సోమవారంమహాదేవపూర్ ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపకూడదని అన్నారు. ప్రతి వాహనదారులకు సరైన ధ్రువీకరణపత్రం ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో సివిల్,సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.

ప్రజలకు జవాబుదారిగా పని చేయాలి

• జిల్లా ఎస్పి జె సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె సురేందర్ రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ప్రజాదివాస్ నిర్వహించి ప్రజల నుండి 20 ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రజల సమస్యలు పోలీసులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు తగు న్యాయం చేయాలన్నారు. అలాగే పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు అనుమానస్పద వ్యక్తులు, సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడే వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.

ఆర్జీలను సత్వరం పరిష్కరించాలి



• జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవీ గణేష్

నవతెలంగాణ - ములుగు

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వైవి గణేష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 45 దరఖాస్తులు రాగా, అందులో 16 రెవెన్యూశాఖకు, 3 2-బిహెచ్‌కే, 26 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయన్నారు. స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రసూన రాణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, డిపిఓ వెంకయ్య, సిపిఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, డిఐఎస్ఓ వెంకటరమణ చారి, డివిహెచ్‌ఓ విజయ భాస్కర్, డిసిఓ సర్దార్ సింగ్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డిడబ్ల్యూఓ ప్రేమలత, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీసీఎస్ఓ అరవింద్ రెడ్డి, డిఎండిసిఎస్ఓ రాములు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి : వైద్యాధికారి నిఖిల్‌కుమార్

నవతెలంగాణ-మంగపేట

పరిసరాలు శుభ్రంగా ఉంచు కుని సీజనల్ వ్యాధుల బారినపడ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యులు కారం నిఖిల్ కుమార్ తెలిపారు. సోమవారం ఆసుపత్రి పరిధి వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ కన్నాయిగూడెంలో ఇంటింటి సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధుల భారిన పడిన వారి వివరాలు సేకరించారు. అనంతరం గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వ హించి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యాధిగ్రస్తులకు రక్త పరీక్షలు కూడా చేసి జ్వరపీడితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించారు. గ్రా మంలో పర్యటించి శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. అకాల వర్షాల వల్ల పలుచోట్ల నీళ్ల నిలవడం వాడుకలో లేని బావి నీళ్లలో కూడా దోమలు పెరగడంతో సీజనల్ జ్వరాలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి దోమతెరలు వాడాలన్నారు. జ్వరం వాంతులు విరోచనాలు తదితర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే ఆసుపత్రికి చేరి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను కోరారు. హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, రాజుపేట ఆరోగ్య ఉప కేంద్రం ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజ్యాంగ గ్రంధం ప్రతి పౌరుడికి పంపిణీ చేయాలి

• ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి

దేశంలో పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంధం(బుక్) ఉచితంగా పంపిణీ చేయాలని ఆ గ్రంథం (బుక్)పై అవగాహన శిక్షణ కూడా ఇవ్వాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకులు కోరారు. సోమవారం భూపాల పల్లి తహసీల్దార్ కార్యాలయంలో అర్ఐ హజారుద్దీన్ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగం అలాంటి గ్రంథం పట్ల నూటికి 90శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫల మైపోతుందన్నారు. దీనివల్ల ప్రజా జీవితం అన్ని రంగాలలో అభివృద్ధి లేక అదోగతి పాల వుతున్నారన్నారు. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు అవకాశాల్లో అంతస్తుల్లో ముందడుగు వేసి ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికీ భారత రాజ్యాంగం గ్రంధం ఉచితంగా పంపిణీ చేయాలాని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు బొజ్జపల్లి మహర్షి , మూకిడి తిరుపతి, మూకిడి అశోక్, బండారి రాజ్ కుమార్, బండారి దశరథం, పుల్యాల పవన్ కళ్యాణ్, శ్రీనివాస్, హరీష్, కార్తీక్, రాజబాబు, రవికుమార్ మరియు జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కే.రవీందర్ , డి.రవీందర్, సిహెచ్ శ్రీనివాస్, పాల్గొన్నారు.



'ఈ ఊరు నాది' అనే భావన కల్పించాలి

• మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు అపరిశుభ్రతపై యుద్ధం ప్రకటించాడు. గ్రామ సభలో ఎన్నిసార్లు చెప్పిన ప్రజల్లో మార్పు రావడం లేదని, గ్రామ పరిశుభ్రతపై పరివర్తన తెచ్చేం దుకు ఓ ప్రజాప్రతినిధిగా ప్రజల వద్దకే వెళ్లి 'ఊరు-వాడ', 'ఇల్లు-వాకిలి' శుభ్రం చేసే కార్యక్రమం గ్రామంలో సోమవారం 5వ రోజు కొనసాగింది. శివాజీ చౌక్ చౌరస్తా నుండి వాసవీనగర్ మీదుగా ఆంజనేయస్వామి దేవాలయం వరకు రోడ్డుపై మట్టి,ఇసుక,రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించడం, డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు తొలగించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరిలో ఈ ఊరు నాది అనే భావన కలుగాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. సమాజంలో పరివర్తన(మార్పు)కు సేవ ఒక సాధనం లాంటిదని అన్నారు. పుట్టిన ఊరు కన్నతల్లీ లాంటిదని, సేవ చేసి ఊరు రుణం తీర్చుకోవాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యమని,అపరిశుభ్రత లేకుండా చూసుకోవాలని, ప్రజలు, ముఖ్యంగా మహిళలు చైతన్యవంతులైతే ఇల్లు మారుతుందని అన్నారు. పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేసేందుకే ఇంటింటికి ఈ సేవా కార్యక్రమం ద్వారా వస్తున్నామని,సేవ ఒక్కటే ప్రజల దగ్గరకు చేర్చు తుందని అన్నారు. మన ఊరును మనమే బాగుచేసుకుందామని, అందంగా తీర్చిదిద్దు కుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు నర్సైన కష్ణమూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పారిశుధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దళితబంధులో అవినితికి పాల్పడిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

• ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

దళిత బందులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయకుమార్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి 4వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారుదళిత బంధు పథకంలో లక్షలు లబ్దిదారులకు ప్రలోభాలు పెట్టి రెండు నుంచి మూడు లక్షల రూపాయలు అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గర ఉన్నది అని మీడియాతో చెప్పిన లిఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమస్య పైన హైకోర్టు , మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడ్డారు అన్న విషయం స్పష్టంగా తెలిసిన వాళ్ళ పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు అంటే అందులో మీకు కూడా వాటా ఉందని స్పష్టం అవుతుందన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే అన్ని పార్టీలను అన్ని వర్గాలను కలుపుకొని ఈ ఉద్యమాన్ని ఉధతం చేస్తామని అన్నారు. అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేలతో జిల్లా కలెక్టర్లు కూడా చేయి కలిపి అవినీతికి పాల్పడడానికి అవకాశం కల్పించినందుకు జిల్లా కలెక్టర్లపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు బట్టు శ్రీనివాస్, భద్రయ్య, దొర్నల సుగుణ, రాజేందర్, సురేష్, భరత్ మహేష్, పవన్ సారయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లను ధూషించిన సురేందర్‌ను కఠినంగా శిక్షించాలి : టీడబ్ల్యూజేఎఫ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

అకారణంగా విలేకరులను ఇష్టారీతిన ధూషించిన బూర సురేందర్‌ను కఠినంగా శిక్షించాలని టీడబ్ల్యూజేఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు నర్రా రఘువీర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చల్వాయి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రధాన కార్యదర్శి సామ బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా నరా రఘువీర్ హాజరై మాట్లాడారు. గత శుక్రవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో పస్రా చౌరస్తాలో బొడ్రాయి విషయంలో ఎస్ఐ సిహెచ్ కరుణాకర్‌రావు ఇరువర్గాలను పిలిచి మాట్లాడుతున్న క్రమంలో అక్కడకు వెళ్లిన పాత్రికేయులు పగడాల వాసు రెడ్డి కళ్లెం రవిను సందర్భంగా లేకుండా దుర్భాషలాడడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. స్థానిక సర్పంచ్, ఎస్ఐల ముందే ఈవిధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉన్న అధికారుల ముందే ఇలాంటి సంఘటన జరగడం దురదష్టకరమని అన్నారు. విలేకరుల వల్ల ఏమైనా నష్టం జరిగితే చట్టరీత్యా కేసు నమోదు చేసుకోవచ్చన్నారు. లేదంటే పరువు నష్టం దావా వేయవచ్చన్నారు. అలా కాకుండా దూషించడం చంపుతామంటూ బెదిరించడం సరికాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు తుక్కని ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోనె సాల్మన్ రాజుకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి



నవతెలంగాణ-మంగపేట

ములుగు జిల్లా క్రైస్తవ సంఘం అధ్యక్షుడు గోనె సాల్మన్ రాజుకు బీఆర్ఎస్ నుండి క్రిస్టియన్ కమ్యూనిటీ నుండి ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలని జిల్లాలోని 9 మండలాలకు చెందిన క్రైస్తవులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అధ్యక్షుడు జాన్ విక్టర్ అధ్యక్షతన 9 మండలాలకు చెందిన ముఖ్య క్రైస్తవులు సమావేశమై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఉన్న గోను సాల్మన్ రాజు రాష్ట్రంలోని క్రైస్తవుల ఐక్యతకు కషి చేస్తున్నారని అన్నారు. సాల్మన్ రాజుకు ప్రభుత్వం ఎంఎల్సీ పదవి అప్పగిస్తే రాష్ట్రంలోని క్రైస్తవులు బీఆర్ఎస్ కు అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కె.పీటర్, కె.ప్రసాద్, పి.శ్రీనివాస్, కె.ఆధాం, విజయరాజు, కపానిధి, థామస్, జోసఫ్, యాకోబు, అభిషేక్, టైటస్, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.



ప్లాంటేషన్‌ను జెడ్పీ డిప్యూటీ సీఈఓ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని మహదేవ్పూర్ గ్రామపంచాయతీలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మల్టీ లెవెల్ అవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన మొక్కల ప్రదేశంను జెడ్పీ డిప్యూటీ సిఈఓ రఘువరన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను బతికించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలదే అన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీటిని పట్టించాలని, మొక్కల చుట్టూ ఎక్కువ నీరు నిలిచేలా సాసర్ పర్మిషన్ వాచర్ల సహాయంతో చేయించాలని సంబంధిత గ్రామపంచాయతీ సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శికి సూచనలు జారీ చేయాలని ఎంపీడీవోకు సూచించారు. ప్రస్తుతం నాటిన మొక్కలు బాగా ఉన్నాయని సంతప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట మహదేవపూర్ ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్, ఉపాధి హామీ ఏపీఓ రమేష్ తదితరులు ఉన్నారు.



కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పెద్దతుండ్ల,అడువాలపల్లి, దుబ్బ పేట గ్రామాల్లో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మెన్ మల్క సూర్య ప్రకాష్‌రావు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వార కల్పిస్తుందని దీన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. ప్యాడి క్లీనర్స్ లేదా ఇతర పద్ధతుల ద్వారా తూర్పల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత కొనుగోలు చేయటం జరుగతుందన్నారు. పేమెంట్ విషయంలో రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ అనుసంధానం చేసుకుని ఉంటేనే ఓటిపి ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద తుండ్ల సర్పంచ్ విజయ- నాగేశ్వర్‌రావు, అడువాలపల్లి సర్పంచ్ రాజునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్స్ ఇప్ప మొండయ్య, బానోత్ సమ్మక్క, పోట్ల రాజమ్మ, రైతులు, పీఏసీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పంట మొత్తం కొనుగోలు చేస్తాం

• సొసైటీ చైర్మెన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

నవతెలంగాణ-గణపురం

రైతులు అధైర్యపడవద్దని, పండించిన పంట మొత్తం కొనుగోలు చేస్తామని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలం లోని నగరంపల్లి, అప్పయ్యపల్లి గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌లు ఆలూరి కుమారస్వామి, ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని అన్నారు. కొనుగోలు నిర్వహణ లో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉంటే తనకుకు గాని పాలక వర్గం దృష్టికి గాని తీసుకురావాలని అన్నారు. రైతులకు సేవ చేయడానికి 24గంటలు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఆవుల రాజమ్మ-రాజయ్య, కన్నెబోయిన కుమార్ యాదవ్, రామంచ చంద్రయ్య, సీఈఓ జీడీ విజయ్, మండల అధికార ప్రతినిధి మోతే కర్ణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఇడబోయిన సంతోష్, ఎలబోయిన భద్రయ్య, నాయకులు, రైతులు, పాల్గొన్నారు.



మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ - ములుగు

మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ అబ్బపూర్ గ్రామ సర్పంచ్ గండి కల్పన కుమార్ తెలిపారు.సోమవారం అబ్బాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఐకెపి సెంటర్‌లో మొక్కజొన్నల కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ కేంద్రాలలో మొక్కజొన్నలు అమ్ముకుంటే రైతులు ఎలాంటి నష్టం జరగదని,మంచి ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జ్ సురేష్, ఉప సర్పంచ్ నల్లెల్ల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీ గండి కుమార్ మాజీ సర్పంచ్ నల్లెల్ల ఆనందం, గ్రామ కమిటీ అధ్యక్షులు గుండా బిక్షపతి, పెద్దమనిషి కొమురెల్లి, ఉయ్యాల రవి, గాదె బాబు, తాటి జనార్ధన్, ముదిగొండ రాకేష్,బూర విక్రమ్, ఓదెల భాస్కర్, ఉయ్యాల అనిల్, భాస్కర్ కుమార్, మట్లపల్లి రాజకుమార్, కంచం రవి,చేమ్మల శీను, కోడూరి రవి తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలి

• బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ పిఎసిఎస్ డైరెక్టర్లుతో కలిసి ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో తోట తిరుపతి, డైరెక్టర్స్ వేల్పూరి సత్యనారాయణ రావు, బైకానీ సాగర్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ కోగిల మహేష్, సెంటర్ ఇంచార్జి ఇమ్మడి అశోక్, రైతులు పాల్గొన్నారు.







కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని మహమ్మదాపురం,దుగ్గొండి, నాచినపెల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల, మక్కల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, తహశీల్దార్ సంపత్ కుమార్, నోడల్ ఆఫీసర్ నారాయణ, సొసైటీ చైర్మన్లు సుకిన రాజేశ్వరరావు, బట్టు పైడి, ఊరటి మహిపాల్, ఏవోలు, సర్పంచులు, ఉపసర్పంచులు, డైరెక్టర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-ఖానాపురం

నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, భాస్కరరావు తల్లి ఆగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడూరు నునావత్ రమేష్, మండల అధ్యక్షుడు గూడూర్ కత్తి స్వామి, సీనియర్ నాయకులు పాషా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్, ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధు,వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ జాడి అచ్యుత్, ఈసం నర్సయ,గుండ్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సుబేదారి

సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో స్వీకరిస్తున్న దరకాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంభందిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌కుమార్ ఇట్టి దరఖాస్తులను స్వీకరించి, వివిధ శాఖల జిల్లా అధి కారులను వీటిపై వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 97 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. శాఖల వారిగా టు బీహెచ్‌కే డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్-5, ఏసీపీ హనుమకొండ-3, ఏడిల్యాండ్ రికార్డ్-3, కమిషనర్ జీడబ్ల్యూఎంసీ-9 తదితరులు శాఖల నుంచి వచ్చాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు, డిపిఓ జగదీశ్వర్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ మాధవిలత పాల్గొన్నారు.

ప్రతీగింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



నవతెలంగాణ-ఆత్మకూర్

ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిందని రైతులు ఆవేదన చెందాల్సిన అవసరం లేదని. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని డీసీసీబీ డైరెక్టర్ పెంచికలపేట పాక్స్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నీరుకుళ్ళ, పెంచికలపేట, హౌస్‌బుజుర్గ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశామలంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో దేశంలో ఏరాష్ట్రంలో లేనటువంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌యేని చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. యాసంగి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని రైతులు తొందరపడి ధళార్లకు ఆశ్రయించి నష్టపోవద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్‌గాంధీ, పెంచికలపేట ఎంపీటీసీ మందపెల్లి రవీందర్, నీరుకుళ్ల సర్పంచ్ అర్షం బలరాం, సర్పంచ్ కొరే లలిత-రమేష్, సీఈఓ లక్ష్మయ్య డైరెక్టర్లు ఉడుత రాజేందర్, తోట చంద్రశేఖర్, కుమారస్వామి, కోడూరు రమేష్, జిల్లపెల్లి సుధాకర్, ఏఈఓ మానస, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారాను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసిఆటో, 40 లీటర్ల నాటు సారాను సీజ్ చేసినట్లు పరకాల ఎక్సైజ్ సీఐ కె.జగన్నాథరావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని సూర్యనాయక్‌తండాకు చెందిన మాలోతు సుధాకర్, అజ్మీర కృష్ణ ఆటోలో 40 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా పత్తిపాక గ్రామ శివారులో ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారు. అజ్మీర కృష్ణ పరారీ కాగా, మాలోతు సుధాకర్ పట్టుబడ్డాడు. ఆటోను, 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి పరకాల ఎక్సైజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నాటుసారాను తయారుచేసినా, విక్రయించినా పీడీయాక్ట్ నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సై ఎన్.పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘనలో జైలు శిక్ష



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పర్వతగిరి మండలం లోని మూడెత్తులతండాకు చెందిన జాటోతు మంగమ్మ గతంలో గుడుంబా విక్రయాలు చేస్తూ పర్వతగిరి తహశీల్దార్ ముందు బైండోవర్ అయినప్పటికీ, ప్రవర్తన మార్చుకోకుండా తిరిగిగుడుంబా అమ్మకం నేరానికి పాల్పడి బైండోవర్ నియమాలను ఉల్లంఘించినందున పర్వతగిరి తహసీల్దార్ కోమిఅజ్మీరా ఆదేశాల మేరకు మంగమ్మను సోమవారం నర్సంపేట ప్రత్యేక మహిళా జైలుకు తరలించినట్లు వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐపవన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సువర్ణ, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుళ్లు బాబు, అనిల్‌లను సిఐ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బైండోవరైన వారు నియమాలను ఉల్లంఘిస్తే రూ.2లక్షల జరిమానా, జైలు శిక్ష తప్పవని హెచ్చరించారు.

ప్రజావాణికి 55 వినతులు



నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు ప్రజల నుండి మొత్తం వివిధ విభాగాలకు చెందిన 55 ఫిర్యాదులు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్ విభాగము 28, పన్నుల విభాగం10, ఇంజనీరింగ్ విభాగం 10, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ విభాగము 2, వాటర్ సప్లయ్ విభాగంలో 5 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ర వీందర్‌యాదవ్, ఇంచార్జ్ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్‌ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్‌ఓ శ్రీనివాసరావు,బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, డిప్యూటీ కమిషనర్లు జోనా, శ్రీనివాస్‌రెడ్డి, డీసీపీ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

జేపీఎస్‌లను తొలగిస్తామనడం సరికాదు : డీటీఎఫ్

నవతెలంగాణ-సుబేదారి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 11రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం,వారి సమస్యలు పరిష్కరించకుం డా, వారు విధులలో వెంటనే చేరనిచో ఉద్యోగం నుండి తొలగిస్తామనడం అప్రజాస్వామికమని,అట్టి చర్యలను డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ శాఖ అధ్యక్షులు, ఎ.గోవిందరావు, ప్రధానకార్యదర్శి కె.యాకయ్య, హనుమకొండ అధ్య క్షులు కే.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టి.సుదర్శనం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నియామకానికి, నోటిఫికేషన్ ఇచ్చి పోటీపరీక్ష ద్వారా ఎంపిక కాబడిన అభ్యర్థులకు వారిని ఉద్యోగంలోకి తీసుకునే ముందు సంఘాల్లో చేరకూడదని, సమ్మెలు చేయమని హామీ తీసుకోవడం, రెగ్యులర్ చేయమని అడుగకూడదని, ఇలాఅనేకషరతులతో నియమించడం ప్రభుత్వం అప్రజాస్వామ్య వైఖరిని తెలుపుతుందన్నారు. వెంటనేవారిపై బెదిరింపు చర్యలు మానుకొని, వారి సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని వారు తెలిపారు.

నిరుపేదలకు నీడకల్పించేందుకే జీవో నెం.58

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

గత 20,25 ఏళ్లుగా ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు నీడ కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం 58వ జీవో ద్వారా పట్టాలిస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కార్మిక దినోత్సవ మాసం సందర్భంగా మే 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న కార్మిక ఉద్యోగ సంక్షేమ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్ స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, అధికారులతో కలిసి గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్ నగర్, జ్యోతిరావుపూలే కాలనీల్లో నివసిస్తున్న అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికుల ఇళ్లనుక్షేత్రస్థాయిలో పరిశీలించి పరిస్థితులను, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని అర్హులైన వారికి పట్టాలిచ్చే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ నిరుపేదలకు గూడు నీడ కల్పించాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో నెం.58ను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తద్వారా గుడిసెవాసుల 40 ఏళ్ల నిరీక్షణను కేసీఆర్ తీర్చారన్నారు. అవగాహన లేక చాలామంది గుడిసెవాసులు దరఖాస్తు చేసుకోవడం లేదని అందుకే క్షేత్ర స్థాయిలో నిరుపేదలకు అవగాహన కల్పించేందుకే గుడిసెవాసుల ప్రాంతాల్లో పర్యటిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారికి జీవో నెం.58 ద్వారా ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తునట్టు అదే విధంగా కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తునట్టు తెలిపారు. ఇంకా అనేకమంది ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారు ఈనెల 31లోపు జీవో నంబర్ 58 ద్వారా ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చందర్, ఎమ్మార్వో రాజకుమార్, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ అధ్యక్షులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాసాభాసా

పీఏసీఎస్‌కు కొనుగోళ్ల బాధ్యతలు వద్దని ఎంపీటీసీ ఫైర్

సమస్య ఉంటే కూర్చొని మాట్లాడాలని సర్దిచెప్పిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం కొదిసేపు రసాభాసాగా మారింది. కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరు కాగా అక్కడే ఉన్న ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ పీఏసీఎస్‌కు కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యత ఇవ్వవద్దని గతంలో ఇవ్వడం వల్ల రైతులకు బస్తాకు 4 కిలోల ధాన్యం కోత, డబ్బుల చెల్లింపుల్లో కోత విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డట్లు తెలిపారు. ఐకేపీకి కొనుగోలు బాధ్యత అప్పగించాలని తెలిపారు. అక్కడే ఉన్న పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్ కలగజేసుకొని గత ఏడాది ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం బాధ్యత అప్పగించారని, వారి హయాంలోనే అక్రమాలు జరిగాయని తెలిపారు. తనపై వ్యక్తిగత కోపంతోనే చెబుతున్నారన్నారు.

దీంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకొని సమస్య ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని బహిరంగంగా మీడియా సమక్షంలో ఇలా అనుకోవడం సరికాదన్నారు. దీంతో ఎంపీటీసీ తమకు ఉదయం 8 గంటలకు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం ఉందని సమాచారం అందించారని, ఇక్కడికి వచ్చాకే పీఏసీఎస్ ఆధ్వర్యంలో కేంద్రంనిర్వహిస్తున్నారని తెలిసిందని, అందుకే మీ దృష్టికి తీసుకువచ్చామని పేర్కొన్నారు. మక్కల కొనుగోలు కేంద్రం కూడా మండల కేంద్రంలోనే కాకుండా అదనంగా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే రైతులకు అనుకూలంగా ఉంటుందన్నారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ సమాచారం స్థానిక సర్పంచ్‌గా తనకు కూడా చెప్పలేదని సర్పంచ్ రవి ఎమ్మెల్యేకు విన్నవించారు. అక్కడే ఉన్న ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి జోక్యం చేసుకొని కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం షెడ్యూల్ ఖరారు కాగానే ఒకరోజు ముందే మండల నాయకులందరికీ తెలియజేశానని తెలిపారు. ఎమ్మెల్యే మీడియా ముందు కావాలని అల్లరి సష్టిస్తున్నారని వారిపై మండిపడ్డారు.

దీంతో ఎంపీటీసీ చంద్రప్రకాష్ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం నుండి వెళ్లిపోతుండడంతో ఎమ్మెల్యే సర్దిచెప్పి ఎంపీటీసీతో కొబ్బరికాయ కొట్టించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఒకే కుటుంబ సభ్యుల వలే కలిసిమెలిసి ఉండాలని, చిన్న చిన్న అభిప్రాయ విభేదాలు ఉంటే కూర్చుని మాట్లాడుకోవాలి తప్ప బహిరంగంగా మాట్లాడుకుంటే పార్టీకి నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేశారు. అనంతరం వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

అవినీతి ఎమ్మెల్యేలను తక్షణమే సస్పెండ్ చేయాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్



నవతెలంగాణ-పరకాల

దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను ప్రజల ముందు బహిరంగపరిచి వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ అన్నారు .సోమవారం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బొచ్చు అనంతు ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ పాల్గొని నిరసన దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితబంధు పథకంలో రూ.2 లక్షల నుండి రూ.3లక్షలు ఎమ్మెల్యే లు తీసుకున్నారన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేల చిట్టాను ప్రజల ముందు బహిరంగపరచాలన్నారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా ఇప్పటివరకు బహిరంగ పరచకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేలను, బీఆర్ఎస్ నాయకులను సీఎం ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయకపోతే ఈ నెల 10న ఎమ్మార్పీఎస్ జాతీయ కన్వీనర్ మందకష్ణ ఆధ్వర్యంలో వేలాది మందితో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సుబ్బయ్య ,రవికుమార్, కిరణ్, రాహుల్ ,నగేష్ ,విజయ్ ,ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ ముట్టడి

దామెర : దళిత బంధు పథకంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడినట్టు సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడం జరిగిందని అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే చిట్టాలను బయటపెట్టి అవినీతికి పాడుపడిన ఎమ్మెల్యేలపై హైకోర్టులో క్రిమినల్ కేసులు పెట్టాలని తీసుకున్న డబ్బులను తిరిగి ఇప్పించాలని తిరిగి రాబోయే ఎన్నికల్లో వారికి టికెట్ ఇవ్వకుండా ఉండాలని మే 10న జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని దామెర మండల అధ్యక్షుడు గోవిందు రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరిమళ మాదిగ, సుబ్బన్న, జైపాల్ మాదిగ, కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెం.813లోని ఇళ్లకు పట్టాలు ఇవ్వాలి : ప్రణయ్‌దీప్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లోని సర్వే నంబర్ 813లో ఏండ్ల తరబడి నివాసం ఉంటున్న పేదలకు జీవో నంబర్ 58 ప్రకారం ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజ కవర్గ ఇంచార్జి కల్లేపెల్లి ప్రణయ్‌దీప్ మాట్లాడారు. నర్సంపేటలోని అంబేద్కర్‌నగర్‌లో 500 మంది నిరుపేద కుటుంబాలు అనేక ఇబ్బందులను తట్టుకుంటూ దుర్భర జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం కల్పించిన జీవో నంబర్ 58ని తమకు వర్తింపచేస్తూ పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రంను కలెక్టర్ కు అందజేశారు. మహాజన సోషలిస్టు పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కల్లేపెల్లి ప్రణయ్ దిప్, దళిత బలహీనవర్గాల ప్రజాస్వామిక పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు అందే రవి, తడుగుల విజయ్, జలగం రమేష్, మునిగే యాకుబ్, అజ్మీరా అజయ్‌లు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల దోపిడీకి మాయావతి వత్తాసు

వర్గీకరణ వ్యతిరేక బీఎస్పీకి మాదిగలు దూరంగా ఉండాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లను ఉప కులాలకు పంపిణీ చేయాలని కొనసాగుతున్న ఎస్సీవర్గీకరణ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్న బీఎస్పీ చీఫ్ మాయావతి రిజర్వేషన్లను దోచుకునే వర్గాలకు వత్తాసు పలుకుతోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి డాక్టర్ వడ్డేపల్లి మధు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన భరోసా సభలో పాల్గొన్న మాయావతి ఎస్సీవర్గీకరణపై ప్రకటన చేయకుండా మాదిగల హృదయాలను గాయపరిచిందన్నారు.ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపితే బీఎంపితో కలిసి పనిచేస్తామని తెలుపుతూ మాయావతికి లేఖ రాసి మంద కష్ణమాదిగ మిత్రుత్వ ద్వారాలు తెరిస్తే ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాయావతి ఆ ద్వారాలను మూసివేసిందని అన్నారు. మాయావతికి ఉత్తరాది చమర్ల ప్రయోజనాలే తప్ప దక్షిణాది మాదిగల బతుకులు గురించి పట్టింపు లేదన్నారు. ఉత్తరాదిలో చమర్‌లు ఎస్సీ రిజర్వేషన్లను ఏకపక్షంగా దోపిడీ చేస్తున్నారని, ఆ దోపిడీ కొనసాగాలనే స్వార్థంతోనే ఎస్సీ వర్గీకరణను మాయావతి వ్యతిరేకిస్తోందని అన్నారు. దక్షిణాది మాదిగల ఆకాంక్షలకు విలువనివ్వని స్వార్థపూరితమైన మాయావతి నాయకత్వం మాదిగలకు అవసరం లేదన్నారు. మాదిగలంతా బిఎస్పీకి దూరంగా ఉండాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ జాతి ఆకాంక్షను మాయావతికి వినిపించి ఆమెను ఒప్పించడంలో ప్రవీణ్ కుమార్ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.రాజ్యాధికారం సాధిస్తే అన్ని పరిష్కారం చేసుకోవచ్చు అని మాట్లాడుతూన్న మాయావతి గారు ఉత్తరప్రదేశ్‌లో నాలుగుసార్లు రాజ్యాధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణను ఎందుకు చేయలేదు ? అని ప్రశ్నించారు.

సైద్ధాంతికంగా ఎస్సీ వర్గీకరణను బలపరచని పార్టీలు రాజ్యాధికారం సాధించలేవు,ఎస్సీ వర్గీకరణకు మద్దత్తు తెలపని పార్టీలు అధికారంలోకి వచ్చిన అమలు చేయవు కనుక మాదిగలు రాజ్యాధికారభ్రమల్లో ఉండి బీఎస్పీని నమ్మి మోసపోవద్ద న్నారు. ఎస్సీ వర్గీకరణ బలపరిచే రాజ్యాధికారం కోసం పోరాటం చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నేతవేల్పుల సూరన్న, జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ, హన్మకొండ జిల్లా నాయకులు గోవిందు అభిలాశ్ మాదిగ, కదార్ల నవీన్, వడ్లకొండ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌లను నియమించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఆయా గ్రామాల వారీగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌లను నియమించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా సోషల్ మీడియా కోఆర్డినేటర్లను నియమించాలని, గ్రామాల అధ్యక్షులకు తెలియ జేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కట్ట శ్రీనివాస్,సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్‌రావు, బిసిసెల్ మండల నాయకులు కంటేం సుధాకర్,నాయకులు వెంకటేశ్వర్లు, రవీందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే పెద్ది పూజలు



నవతెలంగాణ-ఖానాపురం

ఖానాపురం మండలం బుధరావుపేటలోని శ్రీ భూ నీళాసమేత వెంకటేశ్వర స్వామివారి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎండోమెంట్ వారిచే మంజూరు చేయించి నిర్మించిన రూ.35లక్షల విలువల గల కళ్యాణ మండపాన్ని సోమవారం ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేపించిన ఎమ్మెల్యేని ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు సన్మానించడం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరమ నరసయ్య, ఎంపీటీసీ షేక్‌సుభాన్, బి.మౌలానా, సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్, క్లస్టర్ భాద్యులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

హెల్మెట్ ప్రాముఖ్యతపై ర్యాలీ



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలనే భావనని ప్రజల్లో కలిగిస్తూ చైతన్య పరచడం కోసం సుమతి రెడ్డి ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్, కూరపాటి హాస్పిటల్ ఆధ్వర్యంలోఅవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇంజనీరింగ్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, ప్రిన్సిపాల్ రాజశ్రీ, కూరపాటి హాస్పిటల్ యజమాన్యం కూరపాటి రమేష్, ఏసీపీ కిరణ్ కుమార్‌లు ఈ కార్యక్రమం ని ప్రారంభించగా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నుండి నయీంనగర్ భీమారం మీదుగా ఎర్రగట్టు గుట్ట వరకు ర్యాలీ నిర్వహించారు.హెల్మెట్ లేకుండా వాహనాలను నడపకూడదనే ప్రధానలక్ష్యంతో కార్యమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ర్యాలీ విజయవంతంగా నడిపించిన కూరపాటి హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది కి సుమతిరెడ్డి కాలేజీ చైర్మన్, విద్యార్థులకి పోలీస్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

సీసీఐ ప్రతినిధులకు సన్మానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండి లలిత్‌కుమార్ గుప్తా, అడ్వైజర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ అగర్వాల్‌లను వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు, తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్‌ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అతుల్ ఎస్.గంట్రా అధ్యక్షతన ఆదివారం ముంబైలో ఏర్పాటు చేసిన అభినందన సభకు రవీందర్‌రెడ్డి హాజరై లలిత్‌గుప్తా, ప్రదీప్ అగర్వాల్ లకు పూల బోకే అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదీప్‌కుమార్ అగర్వాల్ సీఎండీగా పనిచేసిన కాలంలో తెలంగాణ కాటన్ రైతులకు జిన్నర్స్‌కు పేమెంట్ విషయంలో ఆన్లైన్ సిస్టం ప్రవేశపెట్టి మూడు రోజుల్లోనే పేమెంట్ జరిగేవిధంగా చర్యలు తీసుకున్నారని కొనియాడారు. దీనివల్ల తెలంగాణ రైతులు నేరుగాసరుకు అమ్ముకొని ఆర్థికంగా బలపడ్డారని అన్నారు. అదే విధంగా లలిత్‌కుమార్‌గుప్తా కాల పరిమితిలో రైతులకు జిన్నర్స్ కు అనుకూలమైన నిర్ణయాలు తీసుకొని కాటన్‌సేకరణలో తెలంగాణ రైతులను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ కాటన్ అసోసియేషన్ ప్రతినిధి కూకట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

పీఆర్‌ఓలను అడ్డుకుంటాం : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-మట్టెవాడ

పది ఫలితాలు రాకముందే ఆకర్షణీయమైన బ్రోచర్ లతో విద్యార్థుల తల్లితండ్రులను మా య మాటలతో బోల్తా కొట్టిస్తున్న కార్పొరేట్ కళాశాలలు తమ పీఆర్వోలతో అడ్మిషన్స్ చేయిస్తున్నారని, ఆ పీఆర్వోలను అడ్డుకుంటామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ల్యాదాల్ల శరత్ అన్నారు. సోమవారం శివనగర్‌లోని తమ్మెర భవన్లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ర్యాంకులు రాకున్నా వచ్చినట్లు ప్రకటించుకొని విద్యార్థులను, వారి తల్లితండ్రులను మోసపూరిత మాటలతో కొన్ని కార్పొరేట్ కళాశాలలు బురిడీ కొట్టిస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్ కళాశాలలకు ఎంతసేపు ర్యాంక్‌ల మీద ద్యాసే కానీ విద్యార్థుల బాగోగులు పట్టించుకునే తీరిక యజమాన్యాలకు లేదని అయన మండిపడ్డారు. ర్యాంకులు ప్రచురించుకునే విషయంలో మొదటి ర్యాంకులు తమవే అంటూ ఆయా కళాశాలలు ప్రకటించుకోవటం ఎంత వరకు సమంజసంమని ఆయన అన్నారు. చదువు చెప్పే విషయంలో పోటీ పడాలి తప్ప దొంగ ర్యాంకులను ప్రచురించుకోవటంలో పోటీ తగదని అయన పేర్కొన్నారు. మోసపూరిత ర్యాంకులతో విద్యార్థులను, తల్లి తండ్రులను మోసం చేస్తున్న కార్పొరేట్ కళాశాలల ఆగడాలను అడ్డుకుంటామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, శ్రీరామ్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యువ సంఘర్షణ సభకు బయలుదేరిన దొంతి



నవతెలంగాణ-పర్వతగిరి

నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరుగనున్న ప్రియాంక గాంధీ యువ సంఘర్షణ సభ సభకు కాంగ్రెస్ శ్రేణులతో దొంతి మాధవ రెడ్డి పెద్దఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, పిసీసీ మెంబర్ అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నర్సంపేట మండలం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, పిఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నడికూడ : హైదరాబాద్‌లో నేడు జరగనున్న నిరుద్యోగ నిరసన సభకు పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నడికూడ మండలంలోని పలు గ్రామాల నాయకులంతా నిరసన సభను విజయవంతం చేయడానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మలహల్‌రావు, పర్నెం మల్లారెడ్డి, జీవన్ రెడ్డి, పలు గ్రామాల యువత, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నిరుద్యోగ యువత నిరుద్యోగ నిరసన సభకు బయలుదేరారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన ఎన్నం సతీష్ సోమవారం గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంసభ్యులను స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు పరామర్శించి తమప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, వార్డు సభ్యులు నాగుల బాబు, చీదురు తిరుపతి, పీఏసీయస్ డైరెక్టర్ చీదురు కిష్టయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నడికూడ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రైతు జిల్లా సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ బొల్లెబిక్షపతి, సర్పంచ్ పాలకుర్తి సదానందం కోరారు. సోమవారం కంటివెలుగు శిబిరాన్ని వారు సందర్శించి పరీక్షించే విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల కవిత లింగమూర్తి, డాక్టర్ డి.మౌనిక, డాక్ట ర్ కిరణ్, వైద్య సిబ్బంది పి.దీపిక, డి.సునీత, బి.శారద, ఓ.సరోజన, ఆశావర్కర్లు బి.తిరుమల, బి.రేణుక, ఈ.రమాదేవి, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి హామీ పనులను పటిష్టంగా అమలు పరచాలి

ఎన్జీవో రాపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఐచ్చన్నపేట

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు పరచాలని ఎన్జీవో రాపల్లి వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం ఆయన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 100 రోజుల పథకంలో జాబ్ కార్డు పొందిన ప్రతి సభ్యునికి ఉపాధి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి కూలికి పనిచేసిన రోజున కనీస వేతనం అందే విధంగా చూడాలన్నారు. వేసవికాలం కావడంతో పనిచేసే దగ్గర దాహం తీర్చేందుకు స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉంచాలని కోరారు.






నవతెలంగాణ

4

జనగామ, మహబూబాబాద్

మంగళవారం 09.05.2023



ఈనెల 10న అంగడి వేలం : మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

2023-24 సంవత్సరానికి గాను తొర్రూరు అంగడి బహిరంగ వేలం ఈనెల 10న స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు వారి కుటుంబ సభ్యులు తొర్రూరు మున్సిపాలిటీకి ఎలాంటి బాకీ ఉండరాదని, వేలంలో పాల్గొనే వారు నాలుగు లక్షల రూపాయలు, గొర్రెలు మేకల రహదారి నాలుగు లక్షలు, క్రై బజారు రెండు లక్షల 70 వేలు, కమేల 50 వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందు సీల్డ్ టెండర్లు దాఖలు చేయాలని వేలం పూర్తి అయిన తర్వాత సీల్డ్ కవర్లు ఓపెన్ చేసి వేలం పాట లేదా సీల్డ్ కవర్లో ఎవరి పాట ఎక్కువగా ఉంటుందో వారి పేరు ఖరారు చేయబడుతుందని వివరాలు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

తొర్రూరు ఆర్డీవో రమేష్

నవతెలంగాణ-పెద్దవంగర



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ పూర్తి చేయాలని తొర్రూరు ఆర్డీవో రమేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అవుతాపురం, పోచంపల్లి, గంట్లకుంట, వడ్డెకొత్తపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ తో కలిసి సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించి, ధాన్యం తరలింపు ఏర్పాట్లపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రైతుల కోసం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనల ప్రకారం వరిధాన్యాన్ని తరలించాలని తెలిపారు. ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లుల్లో ధాన్యం దిగుమతి వేగంగా జరిగేలా హమాలీల సంఖ్య పెంచాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం నరేంద్ర కుమార్, సర్పంచులు చింతల భాస్కర్, నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, ధాన్యం కొనుగోలు నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు



విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈనెల 14న తొర్రూర్‌లో నిర్వహించ తలపెట్టిన హనుమాన్ శోభాయాత్ర గోడపత్రికను సోమవారం స్థానిక ఆర్డిఓ ఎల్.రమేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా శోభాయాత్ర కన్వీనర్, స్థానిక కౌన్సిలర్ కొలుపుల శంకర్ మాట్లాడుతూ హనుమాన్ శోభ యాత్ర ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఆర్డిఓ రమేష్ చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, పృథ్వీ రాజ్, పులేందర్, ప్రసాద్, చంద్ర శేఖర్, కేవ్ సింగ్, సోమయ్య, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాకు సంఘీభావం


నవతెలంగాణ-చిన్నగూడూరు



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికుల నిరవధిక సమ్మె నాలుగోవ రోజుకు చేరుకుంది. సోమవారం కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి రాంచందర్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి గ్రామాల పరిశుభ్రత పరిరక్షణ కోసం చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. వాళ్ల చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, బాబు, సత్యహరి, రమేష్, నారాయణ యాకుబ్, యకన్న, వెంకన్న, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-పెద్దవంగర




గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు నామమాత్రంగా జీతాలు పెంచి, చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. పంచాయతీ కార్మికుల వివిధ కేటగిరిలను రద్దుచేసి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా. జీవో 51 తీసుకుని రావడం వల్ల కారోబార్‌తో మల్టీపర్పస్ వర్కర్ విధానంలో భాగంగా ప్రజా ప్రతినిధుల ఇండ్లలో వ్యక్తిగత పనులు కూడా చేయించడం దారుణం అన్నారు. వెంటనే జీవో 51 రద్దు చేసి, జీపీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్యాల పూర్ణచందర్, అనపురం శ్రీను, దాసరి శ్రీనివాస్, ముక్తార్ పాషా, రంగు మురళి, జాటోత్ వెంకన్న, ఓరుగంటి సతీష్, పన్నీరు వేణు, టీజీకేఎస్‌యు మండల అధ్యక్షుడు కాసాని అశోక్, ఉపాధ్యక్షుడు సుమన్, కార్యదర్శి దేవా, కోశాధికారి కళ్యాణ్, సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు దేవేందర్, కుమారస్వామి, చిలుక పవన్, ప్రమీల, వెంకటమ్మ, యాకయ్య, ఎల్లమ్మ, రాజు, మైసయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎర్లీ బర్డ్‌కు విశేష స్పందన

ఆస్తి పన్నులో ఐదు శాతం రాయితీ కల్పించిన మున్సిపల్ శాఖ

నవతెలంగాణ-తొర్రూరు


మున్సిపాలిటీలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఆస్తి పన్ను వీలైనంత వేగంగా వసూలు కావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎర్లీ బర్డ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ఏప్రిల్ 1నప్రారంభమై 30తో ముగిసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను చెల్లించిన వారికి పురపాలక శాఖ ఐదు శాతం రాయితీ కల్పించింది. దీనిపై మిశ్రమ స్పందన వచ్చింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తొర్రూరు, మరిపెడ మున్సిపాలిటీల పరిధిలో ఒక నెలలో 58 లక్షల ఆదాయం లభించింది. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో ఒక కోటి 94 లక్షలు ఇంటి పన్ను వసూలు కావాల్సి ఉండగా 2400 మంది ఇంటి యజమానులు పన్ను చెల్లించారు. దీనితో మున్సిపాలిటీకి 33 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. అలాగే డివిజన్ పరిధిలోని మరిపెడ మున్సిపాలిటీలో 90 లక్షలు వసూలు కావాల్సి ఉండగా 650 మంది ఇంటి యజమానుల ద్వారా 25 లక్షల రూపాయలు వసూలయ్యాయి. మున్సిపాలిటీల నిర్వహణ, పౌరులకు అందించే సేవలు సక్రమంగా కొనసాగాలంటే సొంత ఆదాయ వనరులు కీలకం. ఈ మేరకు పనులు, ఇతర ఖాతాల ద్వారా సాధారణ నిధికి నిధులు జమ కావాల్సి ఉంటుంది. ఇందులో జమ అయ్యే నిధుల్లో ప్రధాన వాటా ఆస్తి పన్నులదే. ఎర్లీ బర్డ్ ద్వారా ఇంటిపైన చెల్లించిన వారికి రాయితీ ఇస్తున్నట్లు ఆయా మున్సిపాలిటీల పరిధిలో విస్తతంగా ప్రచారంచేశారు.దీంతో ఇంటి యజమానులు రాయితీని వినియోగించుకున్నారు. మున్సిపాలిటీలకు ముందస్తుగా ఆదాయం సమకూరడంతో అభివృద్ధి పనుల్లో మరింత వేగం పెరగనుందని మున్సిపల్ కమిషనర్ కుమార్ తెలిపారు.





ఎల్లమ్మ బోనమెత్తిన మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలోని హరిజని కాలనీలో శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో సోమవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సాయంకాలం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎప్పుడు సుభిక్షంగా సుఖ,సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని అందరూ వేడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి : ఏఐకేఎంఎస్

నవతెలంగాణ-బయ్యారం

గత ఆరు వారాలుగా తెలంగాణలో కురుస్తున్న అకాల వర్షాలు వడగండ్ల వలన రైతాంగం దారుణంగా నష్టపోయారని, ఆరైతులకు తక్షణమే ఎకరానికి 30 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభ పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించి అనంతరం తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం గౌని ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్లతో వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, మొక్కజొన్న, వరి, పత్తి, మిర్చి, మామిడి తోటలతో పాటు పండ్ల తోటలు, అపరాల పంటలు ధ్వంస మయ్యాయని, మార్చి 23న సీఎం రాష్ట్రంలో పంటల నష్టాన్ని పరిశీలించి ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించినా ఇంతవరకు వాటి జాడే లేదన్నారు. వర్షాలు, వడగండ్లు, ఈదురు గాలులు గత నెల రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయని, రోడ్ల పైన ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలు నీళ్లలో తడిసి ముద్దయ్యాయని, తడిసిన ధాన్యాన్ని మొత్తం కొంటామని చెప్పిన పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాటలు గాలి మాటలు గానే మిగిలిపోయాయన్నారు. మార్చి 21 వరకు జరిగిన పంటల నష్టానికి పదివేల రూపాయల పరిహారం ప్రకటించి చేతులు దులుపుకున్న సీఎం ఆ తర్వాత అకాల వర్షాలకు నష్టపోయిన లక్షలాది మంది రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పంటలకు బీమా సౌకర్యం లేదని, 2020 నుండి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని ఆపి వేసిన రాష్ట్ర ప్రభుత్వం సొంత బీమా పథకాన్ని తీసుకురాలేదని, ఫలితంగా ప్రకృతి విపత్తుల నష్టానికి పరిహారం అందడంలేదని, ప్రభుత్వం ప్రకటిస్తున్న పరిహారం జరిగిన నష్టంలో పదో వంతు కూడా ఉండడం లేదని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలును ఆలస్యంగా ప్రారంభించి 7031 కొనుగోలు కేంద్రాలకు గాను కేవలం 2161 కేంద్రాల ద్వారా మాత్రమే దాన్యాన్ని సేకరించటం వలన అసాధారణ జాప్యం జరిగి కొనుగోలు కేంద్రాలలో నెల రోజులకు పైగా కాటాలు కాకుండా ఆగిపోయాయని, ఫలితంగా అకాల వర్షాల బారిన పడి తడిసి ముక్కిపోయాయన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పండిన మొక్కజొన్న పంటను ఈ సంవత్సరం ప్రభుత్వం కొనడానికి ముందుకు రానందున ప్రభుత్వ మద్దతు ధర 1962 రూపాయలున్నా రైతులు క్వింటాలకు 1600 నుండి 1700 ధరకు మాత్రమే వ్యాపారస్తులకు అమ్ముకున్నారని, తీరా 80శాతం మొక్కజొన్న పంట రైతుల చేతి నుండి పోయిన తర్వాత ఇప్పుడు మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, దీని వలన రైతుల కంటే వ్యాపారస్తులకే ఎక్కువ లాభం కలుగుతుందన్నారు. మార్చి ఏప్రిల్ నెలల్లో వడగండ్లు, అకాల వర్షాల వలన నష్టపోయిన పంటలను సమగ్రంగా పరిశీలన చేసి తగిన నష్టపరిహారం అందించాలని, ఎకరానికి మొక్కజొన్న పంటకు, అపరాలకు 20000, వరి పంటకు 30000, పత్తికి 40,000, మిర్చికి 50000, మామిడి, ఇతర పండ్లతోటలకు 75000 చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. ఈ డిమాండ్ల పై 8,9,10 తేదీలలో మండల, జిల్లా కేంద్రాలలో ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య, మండల అధ్యక్షులు రామగిరి బిక్షం, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళి క్రిష్ణ, మైదాన మండల కార్యదర్శి మాదం శెట్టి నాగేశ్వరరావు, పాయం సమ్మయ్య, తుడుం వీరభద్రం, ఏఐకేఎంఎస్ మండల నాయకులుమేకపోతుల నాగేశ్వరరావు,పూనెంలింగన్న, తొగర కొమరయ్య, భూక్యా రాము, నెహ్రూ, కొదుమూరి వీరభద్రం, మెంగు భగవాన్, హన్మా, గుండెబోయిన లింగమల్లు, మంగీలాల్, గంగులు తదితరులు పాల్గొన్నారు.





సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి

కొత్తగూడ : పంట నష్టపోయిన రైతులందరికీ సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పాలడుగు కృష్ణ స్మారక భవన్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం అకాల వర్షానికి గురైన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సేకరించిన వివరాలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. అకాల వర్షాలు వడగండ్ల వర్షాలతో వరి మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, కొంతమేరకు చేతికి వచ్చిన పంట కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించక పోవడంతో వర్షాలకు తడిసి ధాన్యం మొక్కజొన్నలు రంగు మారాయని, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు వర్షాలతో నష్టపోతున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేక వ్యాపారులతో మోసం పోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోడు కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు ఆగబోయిన నర్సక్క, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బూర్క బుచ్చి రాములు,మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, ఉపాధ్యక్షులు జిట్టబోయిన రామచంద్రు, సహాయ కార్యదర్శి గజ్జి సోమన్న, కోశాధికారి పిట్టల దేవేందర్, నాయకులు గట్టి సురేందర్, జంగా సదయ్య, పోర్ల బిక్షం,సత్యం, సుధాకర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మహబూబాబాద్

బాల్య వివాహాలు నిర్మూలనపై మత పెద్దల ప్రచార కార్యక్రమం అభినందనీయమని మహబూబాద్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ డాక్టర్ నాగవాణి అన్నారు. సోమవారం స్థానిక జ్యోతి బస్సు నగర నందు ఎఫ్ఎం సోషల్ సర్వీస్ సొసైటీ చైల్డ్ లైన్ 1098 సంయుక్తంగా గర్ల్స్ అడ్వకేసి యాక్షన్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై ముస్లిం హిందూ మత పెద్దల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగవాణి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పేదరికం, నిరుద్యోగం, సరైన ఉపాధి లేక పోవడం వలన పిల్లలపైన మహిళలపై హింస అనేది ఎక్కువగా జరుగుతుందని అన్నారు. వివాహ నిర్ణయ సమయంలో సరైన వయసు ధ్రువీకరణ పత్రాలు పరిశీలించిన తర్వాతనే వివాహాన్ని నిర్ణయించి తగిన ముహూర్తాన్ని కేటాయించాలని దీనిపట్ల మతపెద్దల సహకారాన్ని అందించి మహబూబాబాద్‌జిల్లాలో బాల్య వివాహాలు లేని సమాజాన్ని సృష్టించాలని కోరారు. పూజారి పుల్లయ్య శాస్త్రి మాట్లాడుతూ ఇంకా సమాజంలో బాల్య వివాహాల పట్ల అవగాహన లోపం ఉందని దీనిని నిర్మూలించుటకు మా వంతుగా తగిన బాధ్యత తీసుకొని తల్లిదండ్రులకు,పిల్లలకు సమాజంలోని అన్ని వర్గాలకు తగిన ప్రచారాన్ని చేపడతామని అన్నారు. ఎండి షహీబుద్దీన్ మాట్లాడుతూ ఎవరైనా పెళ్లి ముహూర్తానికి నీకానామా రాయించుకోవడానికి వచ్చినప్పుడు వారి వయసు ధ్రువీకరణ పత్రాలు సదర్ ఖాజీ ఆఫీస్ నందు తగిన అనుమతి తీసుకొని పెళ్లిళ్లు ఖరారు చేస్తున్నామని ఎవరైనా బాల్య వివాహం జరుపుతున్నట్లయితే దానిని వ్యతిరేకిస్తూ నిలుపుదల చేస్తున్నామని తెలిపారు. ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ మాట్లాడుతూ మహిళల్లో పేదలకు పేదరిక నిర్మూలన కొరకు మగ్గం, టైలరింగ్ లాంటి శిక్షణ ఏర్పాటు చేసి వారి జీవనోపాధికి సహకరిస్తున్నామని, కుటుంబంలో పేదరికం తగ్గుతుందని తద్వారా కుటుంబంలో హింస గాని బాల్య వివాహాలు జరగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ జిల్లా కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్, మహబూబాబాద్ జిల్లా ఖాజీ ఎండి అక్రమ్, రాయపర్తి, తొర్రూర్ కాజీలు,సైలెంట్ సిబ్బంది అరుణ, ఖాజాబీ, వెంకటేష్, ఉపేందర్,అనిల్ కుమార్, చందు,బాలికలు మహిళలు సుమారు 100 మంది హాజరైనారు. అనంతరం నిరుపేద మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఉచితంగా సామాగ్రి అందజేయడం జరిగింది.





గడ్డం నరసయ్యకు ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, ఇనుపరాయి గని కార్మిక నాయకుడు గడ్డం నరసయ్య 16వ వర్ధంతి సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. పివైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ గడ్డం నరసయ్య పేద కుటుంబం అయినప్పటికీ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషిచేసి గౌడ కులస్తులను ఐక్యపరిచి గౌడ సంఘాన్ని నిర్మాణం చేశాడని, తన కుటుంబాన్ని పోషించడానికి ఇనపరాయి కార్మికుడిగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించాడని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం వేములపల్లి వెంకటప్పయ్యతో కలిసి కృషి చేసి అభివృద్ధి కోసం తోడ్పడ్డాడని ఆయన స్ఫూర్తి నేటి తరానికి గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎస్‌డిఎల్‌సి కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ, తుడుం వీరభద్రం, సనప పొమ్మయ్య, మాదంశెట్టి నాగేశ్వరరావు, పాయం సమ్మయ్య, లింగన్న, కొదుమూరి వీరభద్రం, శేషు, ఏనుగుల మురళి, మేకపోతుల నాగేశ్వరరావు, మంగీలాల్, గుండెబోయిన లింగయ్య, భగవాన్, హనుమ, తొగర కొమరయ్య, ప్రసాద్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు నష్టపరిహారం చెల్లించాలి


ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఏఐకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మహబూబాబాద్‌లోని పెరుమాండ్ల జగన్నాథం భవనంలో వరంగల్ ఉమ్మడి జిల్లాల సమావేశానికి హన్మకొండ జిల్లా రైతుసంఘం కార్యదర్శి ఎం.చుక్కయ్య అధ్యక్షత వహించారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. జూన్ రెండవ వారంలో ఉమ్మడి జిల్లా రైతు శిక్షణ తరగతులు వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండల కేంద్రంలో జరుగుతాయని జిల్లా కార్యదర్శి శెట్టివెంకన్న తెలిపారు. మే16 నుండి 23 వరకు సంఘ సభ్యత్వం చేర్పించాలని, జిల్లా, మండల కమిటీలు సదస్సులు జరపాలని నిర్ణయించారని తెలిపారు. ఈ సమావేశంలో మహబూబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గునిగంటి రాజన్న, శెట్టివెంకన్న, ములుగు కార్యదర్శి ఎండి.గఫూర్, వరంగల్ అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, జనగామ జిల్లా కార్యదర్శి భూక్య చందు, రాష్ట్ర కమిటీ సభ్యులు మర్ధినేని పాపారావు, నల్లపు సుధాకర్, మహబూబాద్ జిల్లా నాయకులు డి. హేమానాయక్, కనకం అలివేలు, బొబ్బ వెంకటరెడ్డి, మల్లెడి కోటయ్య, కె.సైదులు, పి.పుల్లయ్య, ఇస్లావత్ జోగ్యా తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ పోస్టాఫీసులో ఆధార్ సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పోస్టాఫీసులో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు,ఆధార్ సేవలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ జాటోత్ యాకుబ్ తెలిపారు. సోమవారం ఆయన పోస్టాఫీసులో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను పరిశీలించి మాట్లాడారు. కొత్త ఆధార్ కార్డు కోసం ఎన్‌రోల్ చేయడానికి, ఇప్పటికే ఉన్న ఆధార్ డేటాను అప్‌డేట్ చేయడానికి ప్రజలకు సులభతరం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.ఈమెయిల్ ఐడి, మొబైల్ నంబర్, చిరునామా, పుట్టిన తేదీ, ఇంటిపేరు మార్పు, ఫోటో, వేలి వంటి బయోమెట్రిక్‌ల నవీకరణ వంటి ప్రస్తుత ఆధార్ డేటాను నవీకరించడం వంటి సేవలను కూడా అందిస్తాయన్నారు. ఐదు నుండి పదిహేను సంవత్సరాల మధ్య పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్‌లను అప్‌డేట్ చేయనున్నట్లు తెలిపారు.వివరాలకు సెల్ నెంబర్ 7780737122 సంప్రదించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ సుధాకర్, ఆధార్ ఆపరేటర్ వినోద్ కుమార్, వెంకన్న, నరేష్ తదితరులు ఉన్నారు.

బ్రిడ్జి నిర్మాణం తొందరగా అయ్యేట్లుగా చొరవ చూపాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



తమ గ్రామంలో ఇటీవల చేపట్టిన గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి వంతెనను తొందరగా పూర్తయ్యేట్లుగాసంబంధిత శాఖ అధికారులను ఆదేశించాలని కలెక్టర్ శివలింగయ్యను మండలంలోని నమిలిగొండ గ్రామ సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, నాణ్యతా విషయంలో స్థానికులు దగ్గరుండి, పర్యవేక్షించుకొని పనులు జరిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందు, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు స్వాతి శ్రీనివాస్, యూత్ నాయకులు అట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

నిర్వీర్యం చేసే చర్యలను బీజేపీ మానుకోవాలి

తెలంగాణ వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న

నవతెలంగాణ-మరిపెడ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మరిపెడ మండలం గాలి వారి గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో ఉపాధి హామీకి గత బడ్జెట్ కంటే 30 వేల కోట్ల రూపాయలు తగ్గించి కూలీల నోట్లో మన్ను కొట్టారని రాజన్న మండిపడ్డారు. ఉపాధి హామీలో అనేక సవరణలు తీసుకొచ్చి ఉపాధిని తీసివేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. పనిచేసిన కూలీలకు వారం వారం కూలీ డబ్బులు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, కూలీలకు పనిముట్లు, టెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఆరుదాస్ సోమయ్య, వీర మహేష్, ఎల్లబోయిన చంద్రయ్య, చలమల వెంకటమ్మ, ఎలుబోయిన రాణి, స్వరూప, ఈర్ల పుల్లయ్య, బల్లెం నాగమణి, ఎడెల్లి వీరమ్మ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ ఉండకూడదు

ఆకస్మిక తనిఖీలు చేసిన కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వీలైనంత త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ ఉండకూడదని, అలా జరిగితే చర్యలు తప్పవని కలెక్టర్ శివలింగయ్య హెచ్చరించారు.సోమవారం మండలంలోని నమిలిగొండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుకు ఎంత ధాన్యం వస్తుందని, ట్రక్ షీట్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఎలాంటి భయాందోళన అవసరం లేదన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయుటలో ఏదైనా ఇబ్బంది ఉంటే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లకు సమాచారం అందించాల్సిందిగా రైతులను కోరారు. జిల్లాలో కొన్ని కొన్ని ప్రాంతాలలో అధిక ధాన్యం వచ్చే చోట్ల కాంటలను పెంచుకోవాలని తెలిపారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూనే, కొనుగోలు చేసిన వెంటనే తరలించాలని, ఆ క్రమంలో వాహనాలను ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశానుసారం సోషల్ వెల్ఫేర్ హౌజ్ సైట్ల సర్వే, స్థానికంగా ఉన్న రెండు సైట్లలో జరుగుతున్నాయని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రతీ మంగళ వారం పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఏరియా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు చెప్పారు. తొలుత డివిజన్ కేంద్రంలో ఆర్డీఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్డిఓ రాంరెడ్డి, డిసిఓ కిరణ్ కుమార్, డిసిఎస్ఓ రోజారాణి, సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, స్థానిక తహసిల్దార్ పూల్ సింగ్, ఇంచార్జీ ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, ఎంపీఓ సుధీర్ కుమార్,సర్పంచ్ ఉప్పలస్వామి, ఏపీఎం కవిత, ఆర్ఐ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుల వెబ్ పోర్టల్ ప్రారంభం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ దివ్యాంగుల, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ సూచనల మేరకు సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య వయోవృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరాదరణకు గురైన తల్లిదండ్రులు లేదా వయోవృద్ధుల పోషణ సంరక్షణ చూసుకోనటువంటి పిల్లలపై ఆన్లైన్‌లో సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టం వెబ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. ప్రయోవృద్ధులు తమ ఫోన్ల ద్వారా, ఇతర ఆన్లైన్ కేంద్రాల ద్వారా ఈ వెబ్ పోర్టల్లో ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని, నమోదైన ఫిర్యాదులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మధుమోహన్, ఏకే మన్సూరి, జిల్లాసంక్షేమ శాఖ అధికారి జయంతి, ఉద్యానవన శాఖ అధికారి లతా, దుర్గారావు, రాజు, సంపత్, సదానందం, సుధాకర్, రవికాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉంది : సీపీఎం

నవతెలంగాణ-మహబూబాబాద్

మేడే సందర్భంగా సీపీయం పార్టీ ఆధ్వర్యంలో కొరవి మండలం రాజోలు గ్రామంలో జరిగిన భారీ ప్రదర్శన, సభను చూపి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు సీపీఎం పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ వారి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తూ, దొంగే దొంగ దొంగ అన్నట్లుగా వారి ప్రచారం ఉందని సీపీఎం గ్రామ కార్యదర్శి నాళం వెంకన్న, గ్రామ నాయకులు మల్సూర్, రాయలు మనోహర్, గొల్లపెల్లి కృష్ణలు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మానుకోటలో గుడిసెలు వేస్తే రాజోలు గ్రామానికి చెందిన ఇల్లు లేని నిరుపేదలు వెళ్లి గుడిసెలు వేసుకున్నారని,రాజోలు గ్రామంలో మేడే కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటే దాన్ని చేసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ పట్టు ఎక్కడ కోల్పోతామో అనే భయంతో ఉలిక్కిపడి, బడుగు బలహీన వర్గాలకు చెందిన తమ పార్టీపై బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలని హెచ్చరించారు.అధికార పార్టీకి చెందిన నాయకులు డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం డిపాజిట్ల పేరుతో డబ్బులు వసూలు చేసిన మీరు తమ తప్పులను కప్పిపుచ్చు కోవడం కోసం జరిగిపోయిన గ్రామ పంచాయితీ ఎన్నికలను ముందుకు తీసుకొచ్చి తప్పుడు ప్రచారం చేయడం తగదని తెలిపారు. పంచాయితీ ఎన్నికలో అభ్యర్థి ప్రచారం కొరకు పెట్టిన ఖర్చును సీపీఎం పార్టీపై బురద జల్లె విధంగా ప్రచారం చేస్తున్నారని వారు వెల్లడించారు. ఇంటి స్థలాలని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసే సంస్కృతి బిఆర్ఎస్ నాయకులకు ఉందని, ప్రజలను మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసిన చిట్టా తయారవుతుందని, ప్రజలు మీరు చేసే అవినీతి అక్రమాలపై తిరగబడే రోజులు దగ్గరికి వచ్చాయని రాబోయే కాలంలో వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

బుగులు వెంకన్నకు వెండి పాదాల తొడుగులు సమర్పణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ మండలంలోని శ్రీ బుగులు వెంకన్న స్వామికి సోమవారం హైద్రాబాద్, రామంతపూర్ వాస్తవ్యులు వెంకటరామిరెడ్డి సదా దేవి, నవీన్ హరిత కుటుంబ సభ్యులు, స్వామి వారికి సుమారు 392 గ్రాముల వెండి పాదాల తొడుగులు అలంకరణ నిమిత్తం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న, అర్చకులు ఎస్.రంగాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం

మండలంలోని ఆశాలపల్లిలో రుద్రమదేవి రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ కందగట్ల కళావతిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులు పండిం చిన ప్రతీవరి గింజని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చే స్తుందని, అదేవిధంగా రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ధాన్యాన్ని కల్లాల వద్దే ఆరబోసుకొని తేమ శాతం లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధరపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కందగట్ల నరహరి, మండలపార్టీ అధ్యక్షుడు, ఏఎంసి డైరెక్టర్ పసునూరి సారంగ పాణి, సర్పంచ్ కిషోర్ యాదవ్, ఎంపీటీసీ సుతారి బాలకష్ణ, ఏవో యాకయ్య, ఏ ఈ ఓ గీత, రుద్రమ దేవి రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు గోపాల్ రావు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



అనునిత్యం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

హనుమకొండ, వరంగల్

మంగళవారం 9 మే 2023





కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ముక్కెర అనూష ప్రేమ్‌సాగర్ అన్నారు. మండలంలోని వసంతాపూర్‌లో సోమవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరంలో 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తారని తెలిపారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి ఎంజీఎంకు రెఫర్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు బెజ్జంకి దేవేంద్రచారి, ఎండి.అష్రఫ్, కోడెపాక సరోజన, మల్యాల అమరేందర్, చల్లా రమాదేవి, రాధక్క, కొయ్యడ శ్యామ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'బలగం' స్ఫూర్తి తో ఒక్కటైన కుటుంబం

నవతెలంగాణ-ఆత్మకూర్

బలగం సినిమా స్ఫూర్తితో పదేళ్లుగా దూరంగా ఉన్న అన్నా-చెల్లెలు ఒకటై వారి అమ్మ పెరుమాండ్ల సుందరమ్మ 85వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్లలోని చెన్నకేశవ ఆలయ ప్రాంగణంలో ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. పెరుమాండ్ల సుందరమ్మ-దివంగత రాంచందర్ దంపతులకి ఐదుగురు కుమారులు, నలుగురు బిడ్డల సంతానం. వీరితో పాటు కోడళ్ళు,అల్లుళ్ళు, మనవళ్ళు,మనమరాళ్లతో కలిపి 102 మంది కుటుంబ సభ్యులు 'బలగం' సినిమాకి ఆకర్షితులై అందరూ ఒక్కటిగా సుందరమ్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలగం సినిమా ప్రదర్శించడంతో అందరూ భావోద్వేగానికి లోనై వారి సంతోషానికి అవధులు లేవు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల మల్లికార్జున్,గోవర్ధన్,జనార్ధన్, విజయవర్ధన్,మహేందర్,శాంతక్క, రమ,మాధవి కుటుంబం మొత్తం పాల్గొన్నారు.

యువ సంఘర్షణ యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-మట్టెవాడ

ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సరూర్ నగర్ లో యువ సంఘర్షణ భారీ బహిరంగ సభకు కొండ దంపతులు నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని గిర్మాజీపేట, కూరగాయల మార్కెట్, బొడ్రాయి నుండ టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివె ళ్లారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ యువ సంఘర్షణ సభ ద్వారా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ తో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్, జంగం ప్రభాకర్, యువజన కాంగ్రెస్ వరంగల్ తూర్పు ఉపాధ్యక్షులు ఎర్రం కమల్, 27వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పోలేపాక విశాల్ బాబు, చెరుకు సందీప్, కేత రాశి విష్ణు, గొల్ల బోయిన ప్రసాద్, శివ, శ్రీనివాస్, మంద పవన్, సేన గోవర్ధన్‌లు పాల్గొన్నారు.

అధ్యాపకులందరికీ టెక్నాలజీపై అవగాహన అవసరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల (స్వయం ప్రతిపత్తి) వడ్డేపల్లిలో సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలియజేసినాడు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున గ్రంథాలయ విభాగం ఐక్య ఏసి ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ వెబ్సైట్ డెవలప్మెంట్ అనే అంశంపై ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టెక్నాలజీ అభివృద్ధి వివిధ విషయాలపై అవగాహన తప్పనిసరి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ విభాగాల్లో జరిగే విషయాలను ఇందులో పొందుపరచడం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులకు విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్కసారి పంట వేస్తే 30 ఏళ్ల వరకు దిగుబడి

నవతెలంగాణ-సంగెం

ఆయిల్ ఫామ్ మొక్కలు ఒక్కసారి నాటి 30 ఏళ్ల వరకు దిగుబడిని పొంది, అధిక లాభాలు పొందచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆర్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గవిచర్ల లోని రైతువేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు రైతులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రైతులకు ఆయిల్ ఫామ్ సాగు విషయంలో అపోహలు పోవడానికి ఈ సదస్సును నిర్వహిస్తున్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి ఆయిల్ ఫామ్ గెలల ధరను ప్రభుత్వం నిర్ణయించి చట్టం చేసిందన్నారు. అందువల్ల నిర్ణయించిన ధరకే ప్రభుత్వం ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేస్తుందని దీనిపైన ఎలాంటి అపోహలు అవసరం లేదని రైతులకు సూచించారు. ఇతర పంటలతో పోలిస్తే చీడపీడలను ప్రకతి వైపరీత్యాలను తట్టుకునే శక్తి ఎక్కువగా ఉన్నదని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలను సాగు చేసిన తర్వాత నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేసి లాభాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి,జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,ఏవో యాకయ్య, ఉద్యాన శాఖ అధికారి తిరుపతి,ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ,ఎంపీటీసీ కూడా సంపత్ రెడ్డి, సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,ఏఈవోలు సాగర్, గీత, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ మాఫియాపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి



పేదల భూములను కాపాడాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చేయాలని, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యు లు పుట్ట రవి,చుంచు రాజేందర్ డిమాండ్ చేస్తూ భూ బాధితులతో కలిసి కలెక్టర్‌కు మొర పెట్టుకున్నారు. హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట శివారులోని సు బ్బాయపల్లి గ్రామంలో సర్వే నెంబరు 190లోని దళితులకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను రియల్ ఎస్టేట్ భూబకాసురులు కబ్జాచేస్తున్నారని,ఇట్టి భూ ములను కాపాడాలని దేవన్నపేట గ్రామానికి చెందిన 50 దళిత కుటుంబాలు, దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన సిలువేరు బిక్షపతి కి చెందిన 255/1 లో 22 గుంటల భూమిని రెవెన్యూ అధికారుల వైఫల్యంతో భూమిని మాయంచేసిన భూ మాఫియాలైన కబ్జాదారులనుండి దళిత రైతు భూమిని కాపా డి, నిర్లక్ష్యం వహిస్తున్న స్థానిక రెవెన్యూ అధికారులపై తగు చర్యలు తీసుకొని బాధిత దళితరైతుకు న్యాయం చేయాలని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్అండ్‌మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్టరవి, చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూ బాధితు లతో వినతిపత్రం ఇస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సింగారపు రవి ప్రసాద్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, భూ బాధితులు,మేకల బాగ్య,నందిపాక పరమజ్యోతి, సిలువేరు బిక్షపతి,ఉగ్గే చంద్రమౌళి, మాదాసు అబ్రహాం,సందెల మార్త,పొలేపాక అశోక్, వెల్పుల జాన్ వేస్లీ, ఎన్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ-సుబేదారి

పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. విశ్వేశ్వర సర్వీస్ స్టేషన్ హిందుస్థాన్ పెట్రోలియం,లస్కర్ బజార్ హనుమకొండ లోని పెట్రోల్ బంక్‌లో గత 30 ఏళ్లపైబడి పనిచేస్తున్న కార్మికులను ముందస్తు సమాచా రం ఇవ్వకుండా అకస్మాత్తుగా శనివారం రోజు కార్మికులను పని నుండి తొలగించడంతో తిరిగి పనిలోకి తీసుకోవాలని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కి గ్రీవెన్స్‌సెల్‌లో వరంగల్ పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్ సిఐటియూ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం సీటీటీయూ హను మకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుండి పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులను యజమాన్యం వారు ముందస్తు సమాచారం ఇవ్వకుండా లీజు పేరు మీద అక్రమంగా 20 మంది కార్మికులను పని నుండి తొలగించడం అన్యామని వారు ఈ వత్తి మీదనే ఆధారపడి వారి కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని అకస్మాదిగా కార్మికుల తొలగించడం వల్ల వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల గురయ్యే పరిస్థితి ఉంది. కావున తొలగించిన కార్మికులను వెంటనే యాజమాన్యం వారు తిరిగి పనిలోకి తీసుకోవాలని కార్మికుల మధ్య యజమాన్యం మధ్య జరిగే వేతన ఒప్పందం అమలు చేయాలని వారిని గతంలో పనిచేసిన యధా స్థితిలో పనిచేయించుకోవాలని యజమాన్యానికి ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద యాకనారాయణ, కే.కొమురయ్య, బుర్ర గోవర్ధన్, కే.దయానంద్, కే శ్రీనివాస్, బి సతీష్, వెంకటేశ్వర్లు, ఎండి మోహిన్, ఎం.వెంకటేష్, ఎం.రమ, టి.విజయ, రచన, రేవంత్, రంజిత్, విజయలక్ష్మి, సరళ, తదితర కార్మికులు పాల్గొన్నారు.



హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా హరితహారం లక్ష్యాలను అన్నీ శాఖల అధికారులు నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. హరితహారం కార్యక్రమంపై వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తయారు చేస్తున్న యాక్షన్‌ప్లాన్‌పై సోమవారం కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈసారి జిల్లా లో 25, 95,150 మొక్కలను నాటేవిధంగా టార్గెట్ ఉందన్నారు.ఇందుకు తగ్గట్టు గా అన్నీ శాఖల అధికారులు ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యం కు అనుగుణంగా ఎక్కడెక్కడ ప్లాంటేషన్ చేపడతారో యాక్షన్ ప్లాన్ ను బుధవారం లోపు ఇవ్వాలిసిం దిగా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా ఏశాఖ వారు తమకిచ్చిన టార్గెట్ ప్లాంటేషన్ ను ఏవిధంగా ప్లాన్ చేస్తున్నారని కలెక్టర్అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్, ఎస్ఆర్‌పీపీ ల్యాండ్స్‌లో అలాగే ట్యాంక్ బండ్ మీద ఎక్కువగా మొక్కలు నాటేవిధంగా ఫోకస్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్‌లు అశ్వినితానాజీవాకాడే, శ్రీవాత్స, డీఎఫ్ఓ అర్పణ, డీఆర్‌డీఏ సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న కేంద్ర ప్రభుత్వం : గండ్ర

నవతెలంగాణ-శాయంపేట

అకాల వర్షాలతో పంటనష్టం వాటిల్లితే కేంద్ర ప్రభుత్వం సర్వే చేపట్టి ఇన్‌పుట్ సబ్సిడీ అందిం చాల్సిన బాధ్యత ఉందని ఆ బాధ్యతను విస్మరిస్తూ కేంద్రప్రభుత్వం రైతులపట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శి స్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమ ణారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని రైతు వే దికలో సోమవారం 2021లో వడగళ్ల వానతో పంట లకు నష్టపరిహారం జరుగగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి జారీచేసిన ఇన్‌పుట్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరుగగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. గత ఏడాది వర్షాలకు పంటనష్టంవాటిల్లడంతో మండలంలో 322 మంది రై



తులకు సుమారు రూ.7,96,304ల నష్టపరిహారం చెక్కులు మంజూరు చేసినట్లు చెప్పారు. మక్కల కొనుగోలు కేంద్రం శాయంపేటలోనే కాకుండా, కొప్పుల, ప్రగతి సింగారం, గట్లకానీపర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పంట నష్టపోయిన రై తు లకు పరిహారం,కళ్యాణలక్ష్మిచెక్కులను అందజేశారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మండల కేంద్రంలోని ఏఎంసీ యార్డులో పీపీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొని ప్రారంభించారు.ఈకార్యక్ర మంలో వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచ్ కందకట్ల రవి, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, అగ్రికల్చర్ అధికారి శ్రీనివాసరావు, ఏడిఏ రవీందర్, తహశీల్దార్ చలమల్ల రాజు, పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోతు రమణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ విజ్ఞాన తరగతులను జయప్రదం చేయండి

ఏఐఎఫ్‌డిడబ్ల్యూ జిల్లా కన్వీనర్ మాస్ సావిత్రి



నవతెలంగాణ-హనుమకొండ

ఏఐఎఫ్‌డీడబ్ల్యు రాష్ట్రస్థాయి రాజకీయ విజ్ఞాన తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎఫ్డీ డబ్ల్యు హనుమకొండ జిల్లా కన్వీనర్ మాస్ సావిత్రి పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏఐఎఫ్‌డిడబ్ల్యూ) రాష్ట్రస్థాయి విజ్ఞాన తరగతుల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాస్ సావిత్రి మాట్లాడుతూ రోజురోజుకు మహిళల నిష్పత్తిశాతం తగ్గిపోతుంది సగటు వెయ్యి మందికి పురుషులకు స్త్రీల నిష్పత్తి 958మంది శాతంగా మాత్రమే ఉందని దేశంలో రాష్ట్రంలో రోజురోజుకి మహిళలపై హత్యలు అత్యాచారాలు పెరిగి పోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఉపాధి కల్పించే ఉపాధిహామీపథకాన్ని నిర్వీర్యం చేస్తుందని విద్య, వైద్యం ప్రైవేటీకరించబడి పేదలకు అందని ద్రాక్ష అ యింది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిత్యవసర వస్తువు ల ధరలు గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి ప్రజలపై ముఖ్యంగా మహిళలపై ఆర్థికభారాలు మోపుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంది మద్యం కారణంగా త్రాగుడు బానిసై బలైపోతున్న పురుషుల సంఖ్య పెరుగుతుంది ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 30లక్షలపైగా స్త్రీలు ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగంలో నిర్భయ దిశ అశ్లీల వ్యతిరేక చట్టం గృహింస చట్టం వంటి ఎన్ని చట్టాలు ఉన్నాఅవి యజమాన్యాలకు, కులాల చుట్టాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల మహిళల మీద దాడులు హత్యలు హత్యాచారాలు పెరిగిపోతున్నాయి ఇవి మహిళల పురోగతికిఅడ్డంకిగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు. వీటన్నింటిని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమైక్య ఏఐఎఫ్ డిడబ్ల్యు రాష్ట్ర కమిటీగా ఖండిస్తున్నామని ఆమెఅన్నారు. మహిళలను చైతన్యపరిచి వారిలో స్ఫూర్తిని నింపడంలో భాగంగానే మహిళల మేధో శక్తిని పోరాట ప్రతిభను పెంపొందించి చైతన్య పరచడానికి ఈనెల 16, 17, 18 తేదీలలో న్యూస్ శాయంపేట హంటర్‌రోడ్డు హన్మకొండ సమత ఎడ్యుకేషన్ సొసైటీలో సుమారు 300 మందితో నిర్వహించే విజ్ఞాన తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సిపిఐయు హన్మకొండ జిల్లాకార్యదర్శి మహిళా సమైక్య సభ్యులు చంద యాకమ్మ సొల్లేటి కళ్యాణి ,అశ్విని ,పార్వతి ,హిందూ సత్య మొగిలి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ పౌరునికి భారత రాజ్యాంగం అందించాలి : డీఎస్‌పీ





నవతెలంగాణ-రాయపర్తి

కుల, మత, జాతి, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించే భారత భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరునికి ఉచితంగా పంపిణీ చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం మండల అధ్యక్షుడు గారె వెంకటస్వామి అన్నారు. సోమవారం ధర్మా సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాల యంలో తహశీల్దార్ కుసుమ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్, షెడ్యూల్స్‌లోని అంశాలపై ఆధారపడి దేశ అభివద్ధి, పురోగతి ఉంటుందన్నారు. కుల, మత, జాతి, వర్ణ వివక్ష లేకుండా ప్రతిపౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చట్టాలు ఏవైనా భారత రాజ్యాంగానికి లోబడి ఉంటాయని, సామాన్యుడికి ఏ సమస్య వచ్చినా ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. పాలకులు, అధికారులు ప్రజలకు సేవ చేసే బాధ్యత రాజ్యాంగం కల్పించిందని వివరించారు. ప్రతిఇంటిలో భారతరా జ్యాంగం నిఘంటువు ఉండడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మల్లేష్, బూడిద అశోక్, కందుకూరి మధు, కందుకూరి మనోజ్, ఎల్లయ్య పూల హరీష్‌లు పాల్గొన్నారు.


నడికూడ : భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు, అవకాశాల్లో, అంతస్తుల్లో ముందడుగు వేసి ప్రధానస్రవంతిలో కలవడానికి ప్రజలందరికి భారత రాజ్యాంగంపై అవగాహనా అవసరం. అందుకే ఈ దేశ పౌరులందరికి భారత రాజ్యాంగ గ్రంథం ఉచితంగా పంపిణి చేయాలనీ నడికూడ మండల ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు ప్రతాప్ మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ మెంబెర్ రాజు పూలమాల, జిల్లా ప్రధాన కార్యదర్శి యుగేందర్, జిల్లా సభ్యులు రత్నాకర్, జిల్లా సభ్యులు తిరుపతి, బుస్స తిరుపతి, చుక్క సూర్యం, రవికుమార్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : భారతదేశంలో ఉన్న పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంధాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేయాలని,ఆ గ్రంథం పై అవగాహన శిక్షణ కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మాదాసి కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల తహశీల్దార్ రజినికి వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మండల నాయకులు, పోలుమారి రమేష్,కొట్టే ఏసేపు,ఎడ్ల రాజు, దినేశ్, ఆదామ్ తదితరలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ :భారతదేశంలో ఉన్న పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా పంపిణీ చేసి ,గ్రంథంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) మండల అధ్యక్షులు మైదం రవి తెలిపారు. డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్‌మహారాజ్ పిలుపు మేరకు వినతిపత్రాలను డీఎస్పీ నేతలు సోమ వారం తహశీల్దార్ సురేష్‌కుమార్ కు సమర్పించారు. గ్రంథం పై అవగాహన శిక్షణ కార్యక్రమాలు కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేయాలని ఈ కార్య క్ర మంలో గోల్కొండ రాజేష్, సలీం పాషా,రాజేందర్, రాజుకుమార్,లింగమూర్తి,అశోక్,పవన్, జగదీష్‌లు పాల్గొన్నారు.

నకిలీ కోచ్‌లను ప్రోత్సహిస్తున్న డీవైఎస్ఓపై చర్యలు తీసుకోవాలి

జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి వావిలాల సారంగపాణి



నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలో నకిలీకోచ్‌లను ప్రోత్సహిస్తున్న డివైఎస్ఓ అశోక్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కోచ్ వావిలాల సారంగపాణి డిమాండ్ చేశారు. ఆయన సోమవారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. నేను తైక్వాండో క్రీడను 1990లో వరంగల్ కు పరిచయం చేశానని నా శిక్షణలో ఎంతోమంది క్రీడాకారులు జాతీయ పోటీల్లో పథకాలు సాధించి మెడిసిన్ కొంతమంది పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా పదవులు సాధించారని అన్నారు. ఈ అభివృద్ధిని చూసి 1992 సంవత్సరంలో అకింపేట స్పోర్ట్స్ స్కూల్ వేదికగా అప్పటి సాప్ మేనేజింగ్ డైరెక్టర్ టిఆర్‌కె.రావు సంబంధిత డిప్యూటీ డైరెక్టర్ సారయ్యతో మాట్లాడి సారంగపాణి లాంటి తైక్వాండో కోచ్‌ను ప్రోత్సహించాలని చెప్పగా వెంటనే హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో టైక్వాండో శిక్షణకు ఒక రూమును కేటాయించాలని అప్పటినుండి ఇప్పటివరకు నేను ఉచితంగా టైక్వాండో శిక్షణ క్రీడాకారులకు ఇస్తున్నానని తెలిపారు. అయితే గత నెల నుండి హన్మకొండ డివైస్ ఓ అశోక్‌కుమార్ నన్ను తీవ్రంగా ఇబ్బందులపాలు చేస్తూ ఒక నకిలీ కోచ్ వెంకటస్వామిని తీసుకువచ్చి నేను శిక్షణ ఇచ్చే గదిని అతనికి ఇవ్వాలని బలవంతం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

ఒక గుర్తింపు కోచ్‌నుకుండా నకిలీకోచ్ లాంటి వారిని ప్రోత్సహించడం క్రీడాభిమానులు సిగ్గుపడే పరిణామం అన్నారు.క్రీడా సంఘాలకు వారధిగా ఉండాల్సిన ఒలంపిక్ సంఘం ఇలాంటి డివైఎస్ఓ లకు మద్దతు పలకడం క్రీడ సంబంధిత కోచ్ లను బొంద పెట్టడమే అన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు, ఒలంపిక్ అధికారులు ,వివిధ అసోసియేషన్ల పెద్దలు ఆలోచించి నాకు న్యాయం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో కుమ్మరి రాజశేఖర్ ,జి త్యాగరాజు, కే తిరుపతి, అశోక్ సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-పరకాల

దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్ముడి పోరాటం, కృషిని, భారత స్వతంత్ర సమరంలో ఆజాద్ హింద్ ఫౌజ్ ఎర్పాటుచేసిన బ్రిటిషర్లపై యుద్ధం ప్రకటించిన సుభాష్ చంద్రబోస్‌లకు భారతదేశంలో కాకుండా దేశ విదేశాల సైతం విగ్రహాలు పెట్టి గౌరవం ఇస్తుంటే పరకాల పట్టణంలో నిరాదరణకు గురవుతున్నాయని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురిబిక్షపతి అన్నారు. సోమవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి పరకాల మున్సిపల్ కమిషనర్‌కు గాంధీ విగ్రహాన్ని పాత ఏటీఎం సెంటర్‌లో, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని బస్టాండ్‌కూడలిలో ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గాంధీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, కొత్తగూడెం భద్రాద్రి అసెంబ్లీ ప్రబారి దేవుని మేఘనాథ్, ఆర్పి జయంతి లాల్, ఎర్రం రామన్న,9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, దుబాసి వెంకటస్వామి, దంచనాల సత్యనారాయణ, మారేడు గొండ భాస్కరచారి, మెంతుల సురేష్, ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి, పాలకుర్తి ప్రతాప్, దండు సురేష్, ముత్యాల దేవేందర్, పిట్ట కిషోర్, సాయి తరుణ్, సుమన్, గోపీనాథ్ పాల్గొన్నారు.

వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-సంగెం

జెడ్పీఎస్ఎస్ సంగెం వజ్రోత్సవ కమిటీ ప్రతినిధుల బందం గౌరవ అధ్యక్షులు గాంధీనగర్ సర్పంచ్ ఆర్.వెంకటేశ్వరరావు ని హన్మకొండ లోని ఆయన స్వగహం లో కలిశారు.వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రూ లక్ష 116 లను అందించడం జరిగింది.అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జరిగే వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించి,ఎన్నో సంవత్సరాలుగా కలుసుకోని మిత్రులను ఒకే వేదికపై కలుసుకునేటట్లు చేసే కార్యక్రమానికి అందరూ తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేసి వజ్రోత్సవాలను కనీ విని ఎరుగని రీతిలో జరపడానికి అందరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందకట్ల నరహరి, ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి ఉమెందర్ గౌడ్, కోశాధికారి గునిగంటి సాంబయ్య, ప్రతినిధులు గుండేటి బాబు, చిట్టీమల్ల రమేష్ బాబు, మెట్టుపల్లి మల్లయ్య, గాయపు రాజురెడ్డి, మునుకుంట్ల మోహన్, బొజ్జ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-రాయపర్తి

చేతికొచ్చిన పంట కాల వర్షంతో తడిసి ముద్దవ్వడంతో రైతన్నలు ఆవేదన చెందుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గిట్టుబాటు ధరతో తడిసిన వరి ధాన్యాన్ని, మక్కలను కొనుగోలు చేయాలని టిఎంపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు కానీ ధాన్యంపై కప్పడానికి రైతులకు టార్పాలిన్ లు ఇవ్వకపోవడంతో ధాన్యం ఎక్కువ మొత్తంలో తడిసిపోయిందని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించి మొలకెత్తిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలన్నారు.

కాయ కష్టం చేసి పండించిన పంటను చెడగొట్టు వాన ముంచేసిందని బాధపడ్డారు. పంటల నష్టంపై సమగ్రంగా సర్వే చేయటం లేదని, అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి రైతులకు భరోసా కల్పించడం లేదని అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని, పంట నష్టపరిహారం అందించి రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ భైరపాక శ్రీనివాస్, ఆకులపెల్లి చేరాలు, ఎరుపుల వెంకటసాయిలు, వంగాల రాజ్ కుమార్, చిన్నపాక రాజేందర్, ఇటుక కుమార్, మచ్చ సురేష్, రాయకంటి ఉప్పలయ్య, జీడీ మధుకర్, తాటికాయల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ - 2023 క్రీడలకు ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను ఈ నెల 11 సాయంత్రం 5 గంటల లోపు ఎంపీడీవో కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి క్రీడలు ఈనెల 15 నుంచి 17 వరకు శాయంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో, గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, కబడ్డీ, కో- కో, వాలీబాల్ క్రీడలకు స్త్రీ, పురుషులు, ఫుట్ బాల్ క్రీడలకు పురుషులు మాత్రం పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లా సాయి క్రీడలో ఈనెల 22 నుండి 24 వరకు నిర్వహించబడతాయని, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిచిన జట్టును జిల్లా స్థాయికి పంపిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడలు ఈనెల 28 నుంచి 31 వరకు నిర్వహిస్తారని, రాష్ట్రస్థాయిలో గెలిచిన క్రీడాకారులకు ప్రైజ్ మనీ ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.

ముగిసిన మత్స్యగిరిస్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని అతి పురాతన దేవాలయమైన శ్రీ మత్స్యగిరి స్వామి తిరుకళ్యాణబ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి పండిత సన్మాన కార్యక్రమంతో ముగిసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి, యాగ్నికలు రంగనాథచార్యులు స్వామివారికి విశ్వక్సేన ఆరాధన స్వస్తి, పుణ్యాహవచనము, ద్వాదశ ఆరాధనలతో 12 రకాల పుష్పాలతో పుష్ప యాగాన్ని, నాగవల్లి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. పండిత సన్మానంతో ఉత్సవాలుపరిసమాప్తి అయినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, గ్రామ పెద్దలు జిన్న ప్రతాప్ సేన రెడ్డి, కపాకర్ రెడ్డి, దిండుగాల వంశీ, శివ, వేణు, ప్రకాష్, సుమన్, భక్తులు పాల్గొన్నారు.

యువ సంఘర్షణ సభకు తరలిన నేతలు



నవతెలంగాణ-పరకాల

హైదరాబాద్ సరూర్ నగర్ గ్రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన యూత్ డిక్లరేషన్ యువ సంఘర్షణ సభ కార్యక్రమానికి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌కు తరలించేందుకు జెండా ఊపి బయలుదేరారు. ఈ కార్యక్రమానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ మాజీ సర్పంచ్ బొచ్చు రూపచందర్, పొరండ్ల వేణు, ఆలేటి రాజు, పరకాల మండల ఉపాధ్యక్షులు దాసరి బిక్షపతి, మంద నాగరాజు, మాజీ ఎంపీపీ రామూర్తి, చితరాంపురం మాజీసర్పంచి బుర్ర రాజమౌళిగౌడ్, సీనియర్ నాయకుడు దావు పర్మేశ్,లక్ష్మపురం గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు తదితరులు తరలివెళ్లారు.

యూసీసీఆర్ఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వారోత్సవాలు



నవతెలంగాణ-వేలేరు

కార్మిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారంలో యుసిసిఆర్ఐఎంఎల్ పార్టీ కార్యాలయాన్ని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గన్నేబోయిన వెంకటాద్రి ఘనంగా ప్రారంభించారు. అనంతరం సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలెబోయిన ముత్తయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మార్క వెంకన్న అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి మాట్లాడుతూ కార్మికుల పనిగంటలు తగ్గించాలని చేసిన పోరాటంలో ఎంతో మంది కార్మికులను అక్కడి ప్రభుత్వం కార్మికులపై జరిపిన దాడుల్లో రక్తంతో ఎర్రబారిన అమెరికాలోని చికాగో నగరంలో పుట్టికొచ్చిందే ఈ ఎర్రజెండా అని తెలియజేశారు. అక్కడి నుండి ప్రపంచం నలువైపులా ఇట్టి పోరాటాల్లో భాగస్వాములై నెత్తురుతో తడిచిన ఎర్రజెండాను ఎగరవేశారని గుర్తు చేశారు. అయినా ఇప్పటికీ భూ సౌమ్య,పెట్టుబడిదారుల వ్యవస్థ, బూర్జువా వ్యవస్థలల్లో కార్మికులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో యుసిసిఆర్ఐఎంఎల్ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ పోలేబోయిన ముత్తయ్య, గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి, హనుమకొండ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పొన్నాల సమ్మయ్య ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తీ లెనిన్, నవోదయ కళాకారులు బాలకష్ణ, చంద్రమోహన్, సత్యనారాయణ, పాపారావు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని 36 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 52,000 వేల పై చీలుక ప్రజలు ఉంటారు. వీరికి ప్రజలసౌలభ్యం గ్రామాలఅభివృద్ధికి ప్రణాళిక తయారు చేయడంలో గ్రామాల పరిశుద్ధ్యం, వీధిలైట్లు, డ్రైనేజీ శుభ్రపరచడం, మంచినీటి సౌకర్యం, స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనం, నర్సరీ, హెల్త్ డిపార్ట్మెంట్స్ క్యాంప్ లు, అంతేకాకుండా ఆర్టీసీ కార్మికుల సమ్మెలు ఉన్నప్పుడు కూడా మేము కండక్టర్‌లుగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు కూడా విధులు నిర్వహించాము. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వారి ఆదేశాల మేరకు అధికారుల ఆదేశాల మేరకు మేము ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కూడా చెప్పుకోలేని బాధలు పడుతూ కూడా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా గ్రామాల అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేశామని అన్నారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో పంచాయతీ కార్యదర్శులు వెరీ గుడ్ మీరు బాగానే విధులు నిర్వహించారు అని ప్రకటించి అవార్డు కూడా వస్తున్నాయని త్వరలోనే మీకు పడ్డ కష్టానికి తగ్గట్టుగా తీపి కబురు ఇస్తామని చెప్పిన దాఖలు ఉన్నాయని అన్నారు. పెద్ద చిన్న గ్రామాలు తండాలు గూడాలు నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పడిన గ్రామాల అభివృద్ధి కోసం ఒక్కొక్క గ్రామానికి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండాలి కానీ గతంలో ఒక పంచాయతీ కార్యదర్శి నాలుగు ఐదు గ్రామాలు ఉండేవి. కానీ ప్రభుత్వం నాలుగుసంవత్సరాల క్రితం పంచాయతీరాజ్ ఆక్ట్ ప్రకారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తీసుకొని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకుండా ప్రొఫెషన్ పీరియడ్‌గా కొనసాగిస్తూ ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క పంచాయతీ కార్యదర్శిగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పరీక్షలు పెట్టి రూల్స్ ప్రకారమే వీరిని తీసుకోవడం జరిగిందని అని పంచాయతీ కార్యదర్శులు తెలుపుతున్నారు. వాస్తవానికి ఆరోజు పంచాయతీ కార్యదర్శులను మూడు సంవత్సరాల పాటు వారి విధివిధానాలు మంచి ఉన్నట్లయితే వారి రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మూడు సంవత్సరాల ప్రొఫెషన్ పీరియడ్ అయిన తర్వాత మమ్ములను రెగ్యులర్ చేయాల్సి ఉండే కానీ ప్రభుత్వం కొంత మంది అధికారులు చేస్తాం అంటూ కాలం దాటవేసి నాలుగు సంవత్సరాలకి మమ్ములను వాడుకోవడం జరిగింది అని పంచాయతీ కార్యదర్శులు అన్నారు.మూడు సంవత్సరాలు దాటిన తర్వాత ప్రభుత్వం మమ్మల్ని గుర్తిస్తే వెంటనే మాకు పేస్కేల్ ప్రకారం వేతనం వచ్చి ఎక్కడైనా మా పంచాయతీ కార్యదర్శి అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేదని అంతేకాకుండా ఆర్థికంగా వారికి బీమా కూడా వర్తించదని తెలిపారు. ప్రభుత్వం ప్రజాప్రతినిధులు స్పందించి మమ్ములను మేము చేసిన నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్‌ను సర్వీసులోకలిపి రెగ్యులరైజ్‌చేసి పేస్కేల్ అందించి కార్యదర్శులు మరణించి ఇంటిలో ఉద్యోగం ఇస్తూ వారికి ఎక్కడో చోట రెండు ఇంటి స్థలం ప్రకటించి మా సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారు.

మీట్య తండ గ్రామపంచాయతీ కార్యదర్శి, గంప లలిత



తెలంగాణ రాష్ట్రంలో 2019 ఏప్రిల్ 12న జూనియర్ పంచాయతీ కార్యదర్శులమైన మేము ఉద్యోగంలో చేరిన రోజు. ఆ రోజు నుండి ఇప్పటి వరకు నాలుగు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి చేశాం. ప్రభుత్వం అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. మమ్మల్ని మాత్రం ఇలా పరాయి వాళ్లలా దూరం చేయడం మాకు చాలా బాధాకరంగా ఉంది. ప్రభుత్వం వెంటనే జేపిఎస్-ఓపిఎస్ అందరిని రెగ్యులరైజ్ చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరుకుంటున్నాం.

జేపీఎస్ సంఘం మండల అధ్యక్షుడు, రాజేష్



మేము జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రభుత్వ ఆదేశాల మేరకే విధులు నిర్వహించామని గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ సమావేశాలు ఏర్పాటు చేస్తూ విపత్కర పరిస్థితిలో కూడా మేము అక్కడే ఉండి ప్రజల బాగోగులు చూసుకుంటూ విధులు నిర్వహించమని, ఇలాంటి మా పంచాయతీ కార్యదర్శులకు తక్షణమే రెగ్యులర్ చేసి పే స్కేల్ వర్తింపజేసి మృతి చెందిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

నాణ్యతకు తిలోదకాలు

అండర్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపం - కూలిన అండర్ డ్రైనేజీ స్లాబులు

ఖబరిస్తాన్‌కు వెళ్లేందుకు ముస్లింల ఇబ్బందులు



నవతెలంగాణ-పాలకుర్తి

నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిని అన్ని హంగులతో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక దృష్టి పెట్టారు. సీఎం ప్రత్యేక ప్రణాళిక నిధుల నుండి పాలకుర్తికి 21 కోట్ల 24 లక్షలను మంజూరు చేయించారు. పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుండి నాలుగు వైపులా నాలుగు కిలోమీటర్ల రోడ్డు విస్తరణతో పాటు సెంటర్ లైటింగ్, అండర్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులను కేటాయించారు. అండర్ డ్రైనేజీ పనుల్లో నాణ్యతతో కూడిన ప్రమాణాలను పాటించాల్సిన గుత్తేదారు అంటి ముట్టనట్లుగా వ్యవహరించడంతో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. నాణ్యతతో కూడిన అండర్ డ్రైనేజీ పై స్లాబుల ఏర్పాటు పట్ల నాణ్యత లోపించడంతో డ్రైనేజీల పై ఉన్న స్లాబులు ఎక్కడి కక్కడే పగుళ్లతో కుంగిపోతున్నాయి. మండల కేంద్రంలో గల జనగామ రోడ్డులో ఉన్న ముస్లింలు ఆరాధించే కబరిస్తాన్‌కు పోయే మార్గంలో డ్రైనేజీ పై స్లాబు పూర్తిగా పగిలిపోవడంతో కబరిస్తాన్‌కు వెళ్లేందుకు ముస్లింలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీల వద్ద వీధులకు వెళ్లే మార్గంలో పటిష్టమైన స్లాబు నిర్మాణ పనులు చేయాల్సి ఉండగా అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారు అంటి ముట్టనట్లుగా వ్యవహరించడంతో అండర్ డ్రైనేజీల పై ఏర్పాటు చేసిన స్లాబులు పగుళ్లకు దారితీస్తున్నాయి. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించకపోవడంతో కొట్లాది రూపాయల నిధులు వృథా అవుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుచున్నారు. పాలకుర్తిని సుందరీకరించాలనే మంత్రి లక్ష్యానికి అధికారులు, గుత్తేదారులు తూట్లు పొడుస్తున్నారని ప్రజలు వాపోచున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి గుత్తేదారుతో అండర్ డ్రైనేజీల పై పటిష్టమైన స్లాబులు వేయించాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పోచంపల్లి వాసి పన్నీరు అశోక్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని పోచంపల్లి వాసి పన్నీరు అశోక్ పీహెచ్డీ డాక్టరేట్ పొందారు. కాకతీయ యూనివర్సిటీ గణిత విభాగంలో 'ఏ స్టడీ ఆన్ రెలియబిలిటీ ఆఫ్ మల్టీ కాంపోనెంట్ సిస్టం ఫర్ (స్ట్రెస్, (స్ట్రెంత్ మోడల్స్' అనే అంశంపై ప్రొఫెసర్ సుమతి, ఉమామహేశ్వరి పర్యవేక్షణలో అధ్యయనం చేశారు. అధ్యయన రిపోర్టును కేయూకు సమర్పించగా డాక్టరేట్ ప్రకటించారు. దీంతో అశోక్ పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ వాసుకి డాక్టరేట్ రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

సీసీ రోడ్లు వేశారు... నాణ్యత మరిచారు

కాసుల కక్కుర్తితో గుత్తేదారుల ఇష్టారాజ్యం

రోడ్లు వేసి నెలరోజులు గడవకముందే బీటలు వారిన సీసీ రోడ్లు

ఇటీవల కురిసిన వర్షాలకు కంకర తేలుతున్న సీసీ రోడ్లు

నవతెలంగాణ-కొత్తగూడ



గ్రామాల అభివృద్ధిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా అంతర్గత సీసీ రోడ్లను మంజూరు చేస్తున్నాయి. ఇలా ప్రభుత్వాలు మంజూరు చేసిన సిసి రోడ్లను కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తే దారులు నాణ్యత మరిచి అభివృద్ధికి మచ్చలు తెస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో మండల కేంద్రం నుండి ఓటాయి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు నుండి గిరిజన బాలుర స్పోర్ట్స్ స్కూల్ వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 25 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్డు, నర్సంపేటకు వెళ్లే రోడ్డు నుండి పాత ఇండియన్ బ్యాంక్ వీధిలో 5 లక్షలతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టి నెలరోజులు గడవకముందే అప్పుడే కంకర తేలి బీటలు వారిన దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటివరకు చేపట్టిన పనుల్లో ఎక్కడ నాణ్యత ప్రమాణాలు పాటించిన దాఖలాలు కనిపించడం లేదు.రోడ్డు పనుల్లో నిబంధనలు పాటించడం లేదు.అయితేఈరోడ్డు పనుల్లో వాడే కంకర కాకుండా నాణ్యత లేని పిండిగా ఉండే కంకర వాడిన్నట్లు తెలుస్తోంది. రోడ్డు కంకర వేసి రోలింగ్ చేసే క్రమంలో వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయకపోవడంతో రోడ్డు పనుల్లో అడుగడుగునా లోపాలు, నాణ్యతలేమి దర్శనమిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నాసిరకం సిమెంట్ వాడడంతో రోడ్లపై సిమెంట్ కొట్టుకుపోయి మట్టి రోడ్ల వలే కంకర తేలి పాత రోడ్ల మాదిరి దర్శనమిస్తున్నాయి. గుత్తేదారులు ఇలా నాసిరకం పనులు చేసి చేతులు దులుపుకుంటుంటే అధికారులు పట్టించుకోవడం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రోడ్డు పనులు జరిగే సమయంలో పంచాయతీరాజ్ అధికారులు లేకపోవడంతో పనులు దక్కించుకున్న గుత్తేదారులు కాసుల కక్కుర్తితో తమ ఇష్టానుసారంగా పనులు చేసి చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పది కాలాలపాటు మన్నికగా ఉండేలా సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ యశ్వంత్‌ను చరవాణి ద్వారా వివరణ కోరగా క్వాలిటీ కంట్రోల్ ద్వారా రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన తర్వాతనే చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. నాసిరకం పనులు జరిగిన చోట మళ్లీ పనులు చేయిస్తామన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని సిరిసన్నగూడెం గ్రామానికి చెందిన ఒంటెల వెంకటయ్య మృతి చెందడంతో సోమవారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డిలు మృతుడి కుమారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఒంటెల శ్రీనివాసరెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వెంకటయ్య మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో ఇంద్రారెడ్డి, ఆవుల రవి, ఒంటెల మాధవి మహేందర్ రెడ్డి, గూడ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లిలో...

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపెల్లి వెంకటమ్మ, కొండ్ర మణికంఠ ఇటీవలే మతి చెందడంతో సోమవారం జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు మతుల కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి సైదులు, కొండ్ర మల్లయ్యలను పరామర్శించారు. పరామర్శలో బిక్యా నాయక్ పెద్ద తండ సర్పంచ్ గుగులోతు వాలు నాయక్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోశాల వెంకన్న, గర్వందుల వీరస్వామి, తంగళ్ళపల్లి యాకయ్య, ఉరుముడ్ల రాజన్న, కొరిపల్లి రామిరెడ్డి, యాకయ్య, సమ్మయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కాంగ్రెస్ యూత్ నాయకులు బుడిగే సతీష్ గారి జన్మదినం సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నునవత్ రాధ, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు నునవత్ రమేష్ నాయక్,మండల అధ్యక్షులు కత్తి స్వామి,మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు యాకుబ్ పాషా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీపీ వల్లూరి పద్మా వెంకట్ రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ నాయకులు డీఎస్ రవిచంద్ర ఎస్సీ కార్పొరేషన్ నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన కంచనపల్లి సునీత, చిన్నగూడూరు వడ్లకొండ స్రవంతి, విస్సంపల్లి మాడారపు గణేష్, చాగంటి ప్రశాంత్‌లకు చెక్కులను అందజేశారు. మొత్తం యూనిట్ రూ.50వేలు, మొదటి విడతగా 15వేల రూపాయల చెక్కు, సెకండ్ విడుత 35 వేల రూపాయల చెక్కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్త వార్తలు............



విధుల్లో చేరకపోతే ఉద్యోగాల్లోంచి తొలగిస్తాం

విధుల్లో చేరేందుకు ఈ నెల 9 వ తేదీ డెడ్ లైన్

రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియా నోటీసులు

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఒప్పంద ప్రాతిపదికన పనిచేసే కార్యదర్శులు తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28 నుంచి నిరవధిక సమ్మెకు దిగిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో జేపీఎస్ సమ్మెపై సోమవారం ప్రభుత్వ తాజాగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియా స్పందించారు. సమ్మె విరమించి విధుల్లో చేరాలని స్పష్టం చేస్తూ నోటీసులు జారీ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్) నేడు మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు జేపీఎస్ లు విధుల్లో చేరాలని అదేశాలు జారీ చేశారు. ఒకవేళ విధుల్లో చేరకపోతే ఉద్యోగాల్లోంచి తొలగిస్తామని నోటీసులో స్పష్టం చేశారు.



హనుమాన్ మాళధారణ స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-రేగొండ

హనుమాన్ భక్త మాలధారణ స్వాములకు రేగొండ సర్పంచ్ ఏడునూతల నిషిద్దర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రం లోని వేణుగోపాలస్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఆలయ చైర్మన్ ఏనుగు లింగ రెడ్డి. పిఎసిఎస్ వైస్ చెర్మన్ సామల పాపి రెడ్డి, రేగొండ బి ఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కొలేపాక బిక్షపతి, వార్డ్ సభ్యులు తూర్పాటి మల్లేష్.ఏనుగు రవీందర్ రెడ్డి, దుంపేటి రాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెండల రాజు, చాడ వెంకటరెడ్డి, సురేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ లో అత్యంత భక్తి శ్రద్ధలతో హనుమాన్ దీక్ష తీసుకున్న స్వాములకు సోమవారం నాయకులు మోహన్ రావు, గడ్డం రాజ్ కుమార్, హరీష్, అనిల్, కాయితి బ్రహ్మాచారి, నరేష్ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంజన్న ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజన్న భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గణపేశ్వరాలయంలో హనుమాన్ పూజలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని గణపేశ్వరాలయంలో సోమవారం హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నేత్రపర్వంగా హనుమాన్ మాలాధారణ భక్తుల నగర సంకీర్తన చేశారు. మండలంలో ఉన్న అన్ని దేవాలయాలకు వెళ్లి నగర సంకీర్తన చేశారు



ట్రెజరీ బిల్లులన్నీ రిజెక్ట్ చేయడం సరికాదు

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జీతాలు ఇతర బిల్లు చెల్లింపులో అనుసరిస్తున్న విధానాన్ని పునః సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీ ద్వారా సమర్పించిన బిల్లులు కొన్ని నెలలుగా ఈ కుబేర్ లో పెండింగ్లో పెట్టి ఈరోజు ఏక మొత్తంగా రిజెక్ట్ చేయడం సరికాదని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా జనరల్ సెక్రెటరీ అజ్మీర రాజు నాయక్ ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య ఖర్చు లు, కుటుంబ ఖర్చులు, పిల్లల ఉన్నత విద్యాభ్యాసం, వివాహ ఖర్చు లు, గృహ నిర్మాణ, సంబంధిత అవసరాలు, వాటి కోసం సమర్పించిన 200 కోట్ల బిల్లులు రిజెక్ట్ చేసి, తిరిగి నూతన టోకెన్లు జనరేట్ చేసుకోవాలని సూచించడం బాధాకరమని అన్నారు. జీతాలు లేటు, బిల్లులన్నీ పెండింగ్,నూతన పిఆర్సి ప్రకటించాల్సిన సమయం దాటిపోయిన, దానిపైన ఊసే లేదనీ, గత పిఆర్సి ఏరియాస్,మూడు మాసాలు మాత్రమే చెల్లించి, మిగతావన్నీ ఈ కుబేర్ లో పెండింగ్లో పెట్టి ప్రకటించాల్సిన మూడు డిఏలు, పెండింగ్‌లో ఉంచడం సరికా దని అన్నారు. ప్రభుత్వం పునరాలోచించి బిల్లులన్నీ క్లియర్ చేయాలని కోరారు. రిజెక్ట్ చేసిన ట్రెజరీ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు.

15 నుండి మండలస్థాయి సీఎం కప్ పోటీలు

నవతెలంగాణ-మహదేవపూర్

ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయి సీఎం కప్-2023 నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఎంపీపీ బి.రాణిబాయి రామారావు, మండల పరిషత్ అధ్యక్షులు, చైర్మన్, మండల క్రీడల కమిటీ అధ్యక్షతన సమావేశం నిర్వహించి కబడ్డీ, ఖో-ఖో, వాలి బాల్, ఫుట్‌బాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. క్రీడలలో పాల్గొనేవారు అండర్ 15-36 ఏండ్ల లోపు వారు అర్హులన్నారు. మండల పరిధి ఆసక్తి గల క్రీడాకారులు వ్యక్తిగతంగా గానీ టీముల వారిగా క్రీడల్లో పాల్గొనేందుకు పిటి రాజ్ కుమార్ 9441133509లో సంప్రదించి 13 సాయంత్రం 4గంటల లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

కోనేటిలో స్వామి తెప్పోత్సవం

నవతెలంగాణ-మంగపేట

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 6 గంటలకు లక్ష్మీనసింహా స్వామికి తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదిలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత నసింహాస్వామిని సుందరంగా అలంకరించిన పల్లకీలో ప్రతిష్టించి ఆలయ మాడ వీధుల్లో ఊరేగించిన అర్చకులు దైతమాత ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేటిలో స్వామి అమ్మవార్లకు జలకాలాడించి తెప్పోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వ హించారు. అనంతరం మల్లూరువాగులో రాత్రి 7 గంటలకు దొంగల దోపోత్సవాన్ని నిర్వహించి నూతన దంపతులైన స్వామి అమ్మవార్ల నగలు దొంగిలించే 'దోపోత్సవం' కార్యక్రమాన్ని నాటకీయంగా నిర్వహించారు. ఆలయ ఈఓ. శ్రవణం సత్యనారాయణ, చైర్మన్ నూతులకంటి ముకుందం, ఆధ్రుర్యులు మురళీ కష్ణమాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖరశర్మ, వెంకటనారాయణ శర్మ పవన్ కుమారాచార్యులు, ఈశ్వరచంద్ రామానుజ దాసు, ఆలయ సిబ్బంది సీతారాములు, సుధీర్, పుల్లయ్య, నర్సింహారావు, గణేష్, అజయ్, రమేష్ లు పాల్గొన్నారు.







జూనియర్ అసిస్టెంట్ అర్రెం నర్సయ్యకు మాతృవియోగం

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని పంభాపూర్ గ్రామానికి చెందిన ములుగు జిల్లా కేంద్రంలో డిపిఓ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ అర్రెం నర్సయ్య కు మాతృవియోగం కలిగింది. ఆదివాసి మహిళా నాయకురాలు, రైతు అయిన అర్రెం సారక్క(65) కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందిం ది. సారక్కకు కొడుకు కూతురు ఉన్నారు. సారక్క మృతితో ఆదివాసి గ్రామాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. సోమవారం అంతక్రియలు జరగగా ప్రముఖులు, నాయకులు ప్రజాసంఘాలు నాయకులు ఆదివాసి తుడుం దెబ్బ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ములుగు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, సామాజిక న్యాయ వేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు మడె పూర్ణిమ, ఎస్సీ ఎస్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బిక్షపతి, విద్యార్థి విభాగం కొప్పుల రవీందర్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోదెం కృష్ణ ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నువ్వు నూశెట్టి రమేష్, మోహన్ రావు, ముంద్రాతి రాజశ్రీ, మాజీ ఎంపీటీసీలు మంకిడి నర్సయ్య, నర్సింగరావు, కాటాపూర్ సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహన్ రావు, జగదీష్, బీరెల్లి సర్పంచ్ జాజ చంద్రం, ప్రజాప్రతినిధులు, ఆదివాసి సంఘాల నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్‌ను కలిసిన పోరిక గోవింద్ నాయక్, పల్లా బుచ్చయ్య

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా అటవీ శాఖ ప్రధాన అధికారిగా ఇటీవల నూతనంగా నియమించబడిన రాహుల్ కిషన్ జాదవ్‌ను సోమవారం జిల్లా అటవీ కార్యాలయంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరీక గోవింద్‌నాయక్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య మర్యాదా పూర్వకంగా కలిశారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన కిష్టాగౌడ్‌ని ప్రభుత్వం బదిలీ చేయగా అయన స్థానంలో ములుగు జిల్లాకు అటవి శాఖ అధికారిగా రాహుల్ కిషన్ జాదవ్ బదిలీ పై రాగా మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గరిగే రఘు,వైకుంఠం,గోవిందా రావు పేట మండల ప్రధాన కార్యదర్శి లాకవత్ నరసింహ నాయక్, లాకవత్ చిరంజీవి, రమేష్, దేవేందర్, ఇతర నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



మండలస్థాయి క్రీడా పోటీలు విజయవంతం చేయాలి

ఎంపీపీ పంతకాని సమ్మయ్య

నవతెలంగాణ - కాటారం

ఈనెల 15 నుండి 17 వరకు జరిగే మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కాటారం ఎంపీపీ పంతకానీ సమ్మయ్య కోరారు. ఈ సందర్భంగా కొత్తపెల్లిలోని వాలీబాల్ క్రీడాకారులను సోమవారం కలిసి వాలీబాల్ నెట్‌ను ,వాలీబాల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సమ్మయ్య క్రీడాకారులతో మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే కీర్తి ప్రతిష్టలు వస్తాయని శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. అనంతరం క్రీడాకారులతో కలిసి వాలి బాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, అశోక్ ,కొమురయ్య, రాజు, రమేష్ రెడ్డి ,కుమార్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ -తాడ్వాయి



ఇటీవల ఆరు రోజుల క్రితం ఏటూర్ నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో జీడి బాబు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎటునాగారం రెండవ ఎస్సై ఇంద్రయ్యతో పాటు మరణించిన కాటాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ చెట్టుపెల్లి రాజు కుటుంబాన్ని గిరిజన ఉపాధ్యాయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోదెం కృష్ణ ప్రసాద్ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వచ్చి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి దశదినకర్మకు అరగంట బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ, మాజీ మండలాధ్యక్షులు ముంద్రాతి రాజశ్రీ, మోహన్ రావు, కోఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, నాయకులు నర్సింగరావు, యాలం విక్రమ్, రంగు సత్యనారాయణ, గౌరబోయిన మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరుడికి అందించాలి

డిఎస్‌పి ప్రచార కమిటీ నాయకులు శీలపాక నాగరాజ్

నవతెలంగాణ-చిట్యాల

భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి ఒక్క పౌరునికి ఉచితంగా అందించాలని ధర్మసమాజ్ పార్టీ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ సుమన్‌కి విజ్ఞాపన పత్రాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రచార కమిటీ నాయకులు శీలపాక నాగరాజ్ మాట్లాడుతూ... రాజ్యాంగం గ్రంథం పట్ల నూటికి 90 శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమైపోతుంది అన్నారు. దీనివల్ల ప్రజా జీవితం అన్ని రంగాలలో అభివృద్ధి లేక అధోగతి పాలవుతున్నదన్నారు. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు అవకాశాల్లో, అంతస్తులో ముందడుగు వేసి ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికీ భారత రాజ్యాంగంపై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. దేశ పౌరులందరికీ రాజ్యాంగ గ్రంథం ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వాలుస్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్ల అశోక్, నద్దునూరి రాజ్ కుమార్,నేరెళ్ల రమేష్, మట్టేవాడ కుమార్, పర్లపల్లి కుమార్, మనోహర్, వినయ్, దిలీప్, భద్రయ్య సందీప్, సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.



యువ సంఘర్షణ సభకు భారీగా తరలిన ములుగు యువజన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ నిరుద్యోగులకు విద్యార్థులకు అండగా నిరుద్యోగ డిక్లరేషన్ ప్రక టించడానికి ఇందిరమ్మ ప్రతిరూపం సోనియమ్మ బిడ్డ ప్రియాంక గాంధీ యువ సంఘర్షణ భారీ భహిరంగ సభకు ముఖ్య అతిథిగా వస్తున్న కార్యక్రమానికి ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానోతు రవిచందర్ అధ్వ ర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు సోమవారం తరలి వెళ్ళారు. యూత్ కాంగ్రెస్ గోవిందరావు పేట,మంగపేట, కన్నాయిగూడెం మండల యూత్ కాంగ్రె స్ అధ్యక్షులు చింత క్రాంతి, మురుకుట్ల నరేందర్,నగేష్, యూత్ కాంగ్రెస్ వంశీ, నాయకులు లక్కీ,ముకుందం, నాగేంద్ర బాబు నర్సింగ రావు,నవీన్,రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన టీపీసీసీ కార్యదర్శి అశోక్‌పటేల్

సంఘర్షణ సభకు తరలి వెళ్తున్న ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకుల ర్యాలీని టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్స్ నుండి ములుగు జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో యువ సంఘర్షణ సభకు జిల్లా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు తరలి వెళ్లారు. రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతుగా రాష్ట్ర యువతకు, మలిదశ తెలంగాణ పోరాట వీరులకు, అమరవీరుల కుటుంబాలకు అండగా నేనున్నానని కదిలి వస్తున్నా ప్రియాంక గాంధీకి ఘనస్వాగతం పలు కుతున్నారని అన్నారు. 1200 మంది విద్యార్థుల బలిదానాల సాక్షిగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయనీ, చదివిన చదువులకు కొలువులు రాక విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారన్నారు. అంగడిలో సరుకుల మాదిరిగా ప్రశ్నాపత్రాల అమ్ముకుంటున్నది ఈ ప్రభుత్వం, చోద్యం చూస్తూ నిరుద్యోగ భృతి పేరుమీద విద్యార్థులు మోసగిస్తున్నదన్నారు. ప్రభుత్వ మోసాలను నిలదీసి అడిగేందుకు ప్రియాంక గాంధీ సభ నిర్వహించారన్నారు. జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు భిక్షపతిగౌడ్

నవతెలంగాణ- ములుగు





మంగపేట మండలంలోని శ్రీ మల్లూరు లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సమేతంగా ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజల బిక్షపతి గౌడ్ సోమవారం దర్శించుకున్నారు. అనంతరం ముంజలక్షపతి గౌడ్ అతని సతీమణి, తల్లి గుణ సుందర మ్మను సన్మానించి పూజారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిక్షపతిగౌడ్ మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాట్లు చాలా బాగున్నాయని ఆలయ ఈవో, పూజారులు చాలా బాగా జాతర ఏర్పాట్లు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కమలాపూర్ ఫ్యాక్టరీ తెరిపించాలని, రాజపేట మండలం చేయాలని, ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పరచాలని కోరారు. అనంతరం భద్రాచలం వెళ్లి పర్ణశాలను కూడా సందర్శిం చారు. గుండమీది వెంకటేశ్వర్లు ముసలయ్య ఆలయ ప్రచార కమిటీ, కార్యదర్శి బెల్లు కార్మిక సంఘం జేఏసీ నాయకుల చారి పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శుల సమ్మె @11వ రోజు

బతుకమ్మ ఆడి వినూత్న నిరసన

నవతెలంగాణ-మల్హర్ రావు

జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా తాడిచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో కార్యదర్శులు బతుకమ్మను పేర్చారు.తాము చేసిన సేవా కార్యక్రమా లను పేరుపేరునా తలుచుకుంటూ పాటలు పాడారు. బతుకమ్మ పేర్చి కార్యద ర్శులు వినూత్న నిరసన తెలిపారు.ప్రభుత్వం తాము గ్రామాల్లో నాలుగేళ్ల చేసిన సేవలు గుర్తించి ఉద్యోగ బధ్రత,రెగ్యులరైజ్ కోసం ప్రత్యేక జీవోలు తేవాలని విన్నవించారు. మండల కార్యదర్శుల సంఘము అధ్యక్షుడు నరేశ్, ప్రధాన కార్యదర్శి మారుపాక కుమారస్వామి, ప్రసాద్,సాయి చరణ్,రాజు,సమ్మరాజు, ప్రవిన్,భాస్కర్, శివప్రసాద్,రమేష్,కష్ణ వంశీ,వెన్నెల, సరితా,సునీత పాల్గొన్నారు.



గణపేశ్వరాలయంలో పంచాయతీ కార్యదర్శుల పూజలు

నవతెలంగాణ-గణపురం

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె సోమవారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేస్తున్న పంచాయితీ కార్యదర్శు లు గణపేశ్వరాలయంలో పూజలు చేసి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మనసు మార్చి తమ సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని వేడుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేయించుకొని వారిని న ట్టేట ముంచాడన్నారు. తమ న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ పరిష్కరించాలని వేడుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు శరత్, పుప్పాల శ్రీకాంత్. ముక్కెర హేమంత్, సాయిని రమేష్, శఫీ. రాజు. అజయ్. నరేష్. రాకేష్, నవీన్. శ్రావణి, దివ్య శ్రీ, సరిత గౌతమి తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతూ జూనియర్ కార్యదర్శుల నిరసన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో మండల పరిషత్తు కార్యాలయం ముందు గత 11వ రోజుల నుండి తమను రెగ్యులేషన్ చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్న జూనియర్ కార్యదర్శులు సోమవారం బతుకమ్మ ఆడుతూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. మహాదేవపూర్, పలిమెలమండలాల కార్యదర్శులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీపీ రాణి బాయ్ సమ్మెకు సంఘీభావం తెలుపుతూ సమ్మెలో కూర్చున్నారు. రెండు మండలాల గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయం ముందు బతుకమ్మ ఆడుతూ నిరసన

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె సోమవారం 11వ రోజుకు చేరింది. కార్యదర్శులు బాధలను వేదనలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే వి ధంగా బతుకమ్మ ఆటలు ఆడుతూ నిరసన తెలియజేశారు. అనంతరం పంచా యతీ కార్యదర్శిల మండల అధ్యక్షుడు మాచపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రా సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతీక మా కార్యదర్శులు కేసీఆర్ బతుకమ్మ పండుగను ఏ విధంగానైతే రాష్ట్ర పండుగగా ప్రకటించారో మమ్మల్ని కూడా రాష్ట్ర ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. రాష్ట్రానికి కేంద్ర స్థాయిలో వివిధ రంగాలలో అవార్డులను తెచ్చిపెట్టిన మమ్మల్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి రెగ్యులర్ చేసి తమ సమస్యలను పరిష్కరించి క్రమబద్ధీకరించాలని కోరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న హాజరై పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు. రమాదేవి శంకర్ కుమార్, కోటి, మనోజ్ నవీన్ సురేందర్, రాజేందర్ జ్యోతి స్వప్న మమత, షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు పుట్ట మధు స్వాగతం

నవతెలంగాణ-మహదేవపూర్


పెద్దపెల్లి జిల్లా రామగుండంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి సోమవారం పురపాలక, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విచ్చేసారు. కాగా పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, మంథని నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధూకర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు సునీల్ రెడ్డి

నవతెలంగాణ - కాటారం

గారేపల్లి గ్రామానికి చెందిన కిరాణం వ్యాపారి బొంతల పోశం ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం బిజెపి రాష్ట్ర నాయకులు, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి పోశం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పార్టీ అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పూసల రాజేంద్రప్రసాద్, గంట అంకయ్య, దోమల సమ్మయ్య, బొంతల రవి, పూర్ణచంద్రరావు ఉన్నారు







లచ్చతండాలో కంటి వెలుగు



నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత ఉచిత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సోమవారం మరిపెడ మండలం ధర్మారం లచ్చతండ గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని, ప్రతీ ఒక్కరు కంటి వైద్య శిబిరానికి వచ్చి నేత్ర పరీక్షలు నిర్వహించుకొని అవసరమైన వారు అద్దాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భీక్కునాయక్,మాజీ సర్పంచ్ బాబునాయక్,వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య కుమార్తె వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నూతన వధూవరులు హరిత-భరత్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు రాసమళ్ల నాగేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వర్లు, నద్దునూరి లింగయ్య, పూసం రమేష్, క్రాంతి, నాగరాజు, కోరం సురేందర్, భూక్యా సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

అసలైన లబ్దిదారులకు ఇండ్లు అందలేదు

కలెక్టర్‌కు విన్నవించిన కొత్తపల్లి దళితులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూం ఇండ్లు అసలైన లబ్దిదారులకు అందలేదని, అనర్హులైన వారికి కేటాయించారని ఆరోపిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించినట్లు గ్రామ నిరుపేద దళిత కుటుంబాల ఆశావహులుకర్రె రాజ్ కుమార్, శ్రీహరి, మల్లేష్, గోవింద్ శ్రీనివాస్, స్వరూప, రవి కుమార్, జోగు యాదగిరి, చిన్నా కలిసి నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తహశీల్దార్, సర్పంచ్, వార్డు సభ్యులు సర్వే చేసిన వారికి కాకుండా చేయని వారికి ఇండ్లు ఇచ్చారని ఆరోపించారు.ఇప్పటికైనా నిరుపేదలైన తమపై దయుంచి డబల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీపై తిరిగి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పాలకుర్తిలో స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ

కోచింగ్ ఇన్చార్జి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-పాలకుర్తి

టీఎస్ యుటిఎఫ్, పూలే అధ్యయన వేధిక ఆధ్వర్యంలో ఈనెల 9నుండి 15 వరకు పాలకుర్తిలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నామని శిక్షణ ఇన్చార్జి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం అకాడమిక్ సెల్ కన్వీనర్ తోట వెంకట్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్, పూలే అధ్యయన వేధిక ఆధ్వర్యంలో ఉదయం 8 నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ గ్రామీణ విద్యార్థినీ, విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పించనున్నట్లు వారు తెలిపారు.మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను శాగ నరసయ్య, జత్రుతతో పాటు పూలే అధ్యయన వేదిక సభ్యులు కలిసి సంయుక్తంగా శిక్షణను నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల బాబయ్య, చిదురాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు అవార్డులు జేపీఎస్‌ల పుణ్యమే

బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్ పవార్



నవతెలంగాణ-పాలకుర్తి

పల్లె ప్రగతి పనులతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో చేయించుకున్న వ్యక్తి చాకిరి వల్లే, జీపిఎస్‌ల పుణ్యమే తెలంగాణకు అవార్డులు వచ్చాయని ముక్తి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాంకుడోత్ నరేందర్ పవార్ అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జేపీఎస్‌లు చేస్తున్న శాంతియుత సమ్మెకు సోమవారం బహుజన్ ముక్తి పార్టీ జిల్లా కన్వీనర్ బాలు జాదవ్తో కలిసి నరేందర్ పవార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 నియామక నోటిఫికేషన్‌లో మూడు సంవత్సరాల సర్వీసు తర్వాత రెగ్యులరైజ్ చేస్తాం అన్నది తెలంగాణ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్యదర్శులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల సమ్మె వల్ల గ్రామ పరిపాలన కుంటుపడుతున్నప్పటికీ ప్రభుత్వానికి చలనం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్, మహేష్, ఉపాధ్యక్షురాలు రమ్య, నాయకులు శ్రీకాంత్, చంద్రశేఖర్, శిరీష, వెంకటేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన గర్వందుల కుమారస్వామి తాటి చెట్టు పై నుండి కింద పడడంతో తీవ్ర గాయాలు కాగా కల్లుగీత కార్పొరేషన్ నుండి 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలోని ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ కొర్నేలియస్, జూనియర్ అసిస్టెంట్ ఆర్ కిరణ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్యలు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిలో భాగంగా కుమారస్వామి ఇటీవల కాలంలో తాటి చెట్టు పై నుండి క్రింద పడడంతో నడుము, వెన్నుపూస విరిగిందని తెలిపారు. ఆసుపత్రి వైద్య ఖర్చుల తక్షణ సహాయ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని రమేష్‌గౌడ్, కమ్మగాని నాగన్నగౌడ్, మండల అధ్యక్షులు మూల మహేష్ గౌడ్, ఈర్ల కుమారస్వామి, టిసిఎస్ అధ్యక్షులు కోతి ఐలయ్య, గర్వందుల మల్లేష్, మాటూరి కృష్ణ, గర్వందుల కవిత ,అభినయ్, అను వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ

కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, గ్రామీణ అభివృద్ధి పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంనుండి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ఆయన జిల్లాలోని నర్సరీలు, ఆయిల్ పామ్ సాగు, దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, వసతి గృహాల తనిఖీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం, మొక్కల కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది ఉదయం 8 గంటలకే చేరుకొని కొనుగోలు ప్రారంభించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లాలో నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, అన్ని గ్రామస్థాయిలో నిర్వహించబడే పనులలో ఎలాంటి జాప్యం లేకుండా క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోని రైతులకు ఆయిల్ పామ్ గురించి తెలియపరచి ఆయిల్ పామ్స్ సంబంధిత శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయతో పనిచేయాలని కోరారు. జిల్లాలో అన్ని వసతి గృహాలు, ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అధికారులు రాత్రి భోజన సమయంలో విద్యార్థులతో కలిసి మాట్లాడి వారికి అందుతున్న భోజనం గురించి వివరాలు తెలుసుకొని నాణ్యమైన ఆహారాన్ని అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వానాకాలం సీజన్లో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి ఎరువుల కొరత రాకుండా చూడాలని, పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి రైతులకు సూచన చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసి ఇంకా పరీక్షలకు చేసుకొని వారిని గుర్తించి పరీక్షలు చేసుకున్న విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యువజన సర్వీసుల శాఖ, వైద్యశాఖ తదితర శాఖల పురోగతిపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు.అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేసి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, ఉద్యాన వన శాఖ అధికారి లత, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



యువ సంఘర్షణ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు









నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ గ్రౌండ్‌లో నిర్వహించే యువ సంఘర్షణ సభకు జనగామ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టిపిసిసి సభ్యులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తరలి వెళ్లారు. ఈ సభలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నందున భారీ ఎత్తున తరలించేందుకు కొమ్మూరి ఏర్పాట్లు చేశారు. జంగు సైరన్ సభకు తరలి వెళ్తున్న కార్యకర్తల వాహనాలకు సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్, సిద్ధింకి మాజీ సర్పంచ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మోటే శ్రీనివాస్, యశ్వంతపూర్ ఎంపీటీసీ మెరుగు బాల్ రాజు, వెంకిర్యాల ఎంపిటిసి బొమ్మరాజుల పరశురాములు, దాసరి శేఖర్, రాజేందర్ రెడ్డి, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, జయ మల్లేశం, దాసరి క్రాంతి, మాజీ ఎంపీటీసీ కాల్నే ఐలయ్య, మాజీ సర్పంచ్ కాల్నే ఉప్పలయ్య, గాదే అనిల్, నర్మెట్ట నాయకులు ప్రజ్ఞాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : హైదరాబాద్ సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ నిర్వహిస్తున్న నిరుద్యోగనిరసన బహిరంగ సభకు సోమవారం మండలం నేలపోగుల గ్రామం నుండి చలో సరూర్‌నగర్‌కు బయలుదేరిన నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల నర్సయ్య, ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, యువ నాయకులు గైని ప్రవీణ్, గుగిల్ల ప్రభాకర్, భాస్కర్, వడ్లకొండ సత్తయ్య, ఆకుల యాకన్న,మైలరాజు,సాగర్, ఉదయ్, అరుణ్, సుమంత్, శివశంకర్, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

పెద్దవంగర : కాంగ్రెస్ పాలనతోనే రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, రైతులు, రైతు కూలీలు, పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ యువ గర్జన సభ సరూర్ నగర్‌కు వెళ్లే వాహనాలకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన యువతను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. బలిదానాలను సైతం అస్త్రంగా వాడుకుని, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు ఇవ్వకుండా మభ్యపెడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. యువ సంఘర్షణ సభతో రాష్ట్రంలోని యువతకు కాంగ్రెస్ భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ రాజ్యమేనని, పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. సభకు వెళ్లిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు రంగ మురళి, యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్, యూత్ ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్, సర్పంచ్ జగ్గా నాయక్, పూర్ణచందర్, దాసరి శ్రీనివాస్, ఆవుల మహేష్, వేణు, సీతారాం నాయక్, వెంకన్న, బాలాజీ, ఓరిగంటి సతీష్, రమేష్, ఎండీ ముక్తర్ పాషా, బండి బుచ్చి రాములు, తదితరులు ఉన్నారు.

పాలకుర్తి : కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న యువ సంఘర్షణ సభకు పాలకుర్తి నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ తెలిపారు.సోమవారం రాపాక సత్యనారాయణ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ సరూర్‌నగర్ స్టేడియం వేదికగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో యువ సంఘర్షణ సభ జరుగుతుందని, తెలంగాణలో రాబోయేది సోనియమ్మ రాజ్యమే అని, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునే బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిలువేరు పెంటయ్య, బిసి సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడ్య భాస్కర్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, మండల నాయకులు బైరు భార్గవ్, మహేందర్, గోనె మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



నవతెలంగాణ-గూడూరు

గత మూడు రోజుల క్రితం మండలంలోని గాజుల గట్టు గ్రామంలో అనుమానాస్పదంగా మృతి చెందిన గొర్రెలు ఎలా చనిపోయాయో ఫోరెన్సి ల్యాబ్‌కు పంపించి నిర్ధారణ చేయాలని, చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్‌లు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దగూడూరు మండలం గాజుల గట్టు గ్రామంలో మూడురోజుల క్రింద అనుమానాస్పదంగా గొర్రెలు చనిపోయిన గొల్లకురుమల కుటుంబాలను గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి, ఎలా జరిగిందో తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మేత కోసం గొర్రెల మేపుకోవడానికి అడవికి వెళ్ళిన సందర్భంలో మేసుకుంటూనే గొర్రెలు చనిపోవడం అనుమానాలకు దారితీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పొలంలో మేసుకుంటూనే 12 గొర్రెలు మూడు మేకలు వెంట వెంటనే చనిపోవడంతో సుమారు రెండు లక్షల రూపాయల నష్టం గొర్ల కాపరులకు జరిగిందని, దానివలన అడవి ప్రాంతంలో గొర్రెలు మేపాలి అంటే గొర్ల కాపరులు భయపడే పరిస్థితి నెలకొందని అన్నారు. అడవి జంతువుల చంపడానికి ఎవరైనా, ఏమైనా మందులు పెట్టి ఉంటారా అని అటువంటి అనుమానాలు ఉన్నాయన్నారు. కాబట్టి ఈ అనుమానాలన్నీ పోవాలంటే పోలీసులు కేసు తీసుకొని అనుమానితులను ప్రశ్నించాలని, అదేవిధంగా వెటర్నరీ డిపార్ట్మెంట్ ఫోరెన్సి ల్యాబ్‌కు పంపించి మృతికి గల కారణాలను నిర్ధారించాలని కోరారు. ఇప్పటికే పలుమార్లు అదే స్థలంలో గొర్రెలు మిగతా జీవాలు నెమళ్ల కూడా చనిపోయి ఉండడం వల్ల పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఇది పదేపదే జరుగుతుంది. కావున భవిష్యత్తులో కూడా మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ, యాదవ సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. భూపతి పేట వెటర్నరీ డాక్టర్ రాము పాల్గొని వివరాలు తెలుసుకొని, వారు మాట్లాడుతూ ఆర్గాన్స్‌ఫోరెన్సి ల్యాబ్‌కు పంపించి దానికి సంబంధించిన వివరాలు తెలుస్తాయని, ఫుడ్ పాయిజన్ వల్లనే చనిపోయి ఉంటాయని వారు అనుమానం వ్యక్తం చేస్తూ, వారు ఆర్గాన్స్ ల్యాబ్‌కు పంపించినట్లు డాక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మండల వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, యాదవ సంఘం మండల అధ్యక్షులు నూకల సురేందర్, జిఎంపిఎస్ నాయకులు గంట్టే శ్రీనివాస్, గుండెబోయిన మల్లేష్, కంచ అనిల్, చిర్ర శీను మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



జేపీఎస్‌లను క్రమబద్ధీకరిస్తూ...

జీఓ విడుదల చేయాలి : సీపీఎం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జేపీఎస్‌లను క్రమబద్ధీకరిస్తూ జీఓ విడుదల చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్నకూస కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంతో 11వ రోజుకు చేరింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటు చేశారు. వారి నిరసనకు మద్దతుగా కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేపీఎస్ల పట్ల అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మూడేండ్లుగా ప్రొహిబిషన్ పీరియడ్‌గా నిర్ణయించిన ప్రభుత్వం అనంతరం మరో సంవత్సరం ప్రొహిబిషన్ పొడిగిస్తూ జీవో విడుదల చేసింది. నాలుగు సంవత్సరాలు పూర్తయినా కూడా ప్రభుత్వం రెగ్యులర్ చేసే చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులకు వారి డిమాండ్లను వివరించారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కుందూరు శ్రీరంగారెడ్డి, మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, తిరుమల్ రెడ్డి, తాళ్ళపల్లి రాజు, ఉపాధ్యక్షుడు ఇల్లందుల సురేందర్, దామెర శారద, వేణు గోపాల్, అనురాధ, శేఖర్, భవాని, అశోక్, నరేష్, గాదె ప్రశాంత్, వెంకటేష్, రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఎర్రబెల్లి





నవతెలంగాణ-దేవరుప్పుల

కరుడు కట్టిన కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో పుట్టి అనునిత్యం ప్రజాసేవయే ధ్యేయంగా ప్రజాక్షేత్రంలో ఉంటు అన్న అంటే నేనున్నానని అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు సోమవారం ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఎర్రబెల్లిలి సింగరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పల్లా సుందర్ రాంరెడ్డికి శాలువ కప్పి, కేక్ కట్ చేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ కుందురు వెంకటేశ్వర్లు రెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, బీఆర్ఎస్పా మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ నాయకులు కోతి ప్రవీణ్,వంగ ఆర్జున్, కుతాటి నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

సీతారాంపురం అనాథ వృద్ధ శరణాలయంలో...

వృద్ధులకు పండ్లు, అన్నదానం చేసి కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి,మండల పార్టీ అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, సీనియర్ నాయకులు జెర్రిపోతుల సాయిలు,కడవెండి గ్రామపార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్,మండల కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ మాజర్,ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్,పొట్టిగుట తండా సర్పంచ్ మూధ శంకర్ నాయక్,మండల యువజన నాయకులు గుండె రమేష్,వంగాల చిరంజీవి, కాశబోయిన మల్లేష్, ఉడత రాజు,గాదరి శ్రీకాంత్, పాముకుంట్ల శ్రీను, వడ్లకొండ శ్రీకాంత్,రవి,ఆశ్రమ నిర్వాహకులు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణలో అన్నదానం జెడ్పిటిసి పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి కూతుర్లు పల్లా సాయి తన్విక, స్వేచ్ఛ చేతుల మీదుగా జనగామ రైల్వే స్టేషన్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి సహకరించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మణి, సభ్యులకు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు గద్దం రాజు, బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచర్ల బాబు, మండల యూత్ ఉపాధ్యక్షులు జోగు సోమరాజు, రాపాక రోషాలు మేడ బద్రి, నల్లమహేందర్, మేడ రాందయాకర్, మాచర్ల హరిబాబు, నల్ల ప్రణయ్ కుమార్,చింత నరేష్ పాల్గొన్నారు. సోషల్ మీడియా బీఆర్ఎస్ నాయకులు సుందర్ రాంరెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామ గామాన నాయకులు, శ్రేయోభిలాషులు ఆయన సేవలను కొనియాడారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్ట్



నవతెలంగాణ-గూడూరు

మండలంలో ఇటీవల వరుస దొంగతనాలు చేస్తున్న అంతర్ జిల్లా దొంగలను అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య తెలిపారు. సోమవారం గూడూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలో చాలా గ్రామాలలో వరుసదొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడూరు పోలీసులు బ్రాహ్మణపల్లి స్టేజ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తొర్రూర్ మండలం తుల్స్యా తండాకు చెందిన బానోత్ నవీన్ డ్రైవింగ్ చేస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా అతనిని పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా చేసిన దొంగతనాలను ఒప్పుకోవడం జరిగింది. నిందితుని వద్ద నుండి 5.6 తులాల బంగారం, వంద తులాల వెండి, పల్సర్ బైక్,సెల్ ఫోన్, మొత్తం 5,46,700 విలువ ఉంటుందని తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాల నియంత్రణకు దోహదపడతాయన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే ఎంతగానో ఉపయోగపడుతాయని, గుర్తు తెలియని వ్యక్తులు మీ గ్రామాలలో తిరుగుతున్న, మీ చుట్టుపక్కల ఇళ్లలో కొత్తగా కిరాయికి వచ్చే వ్యక్తులపై అను మానం ఉన్నా, మీ వ్యక్తిగత సమాచారం ఎవరైనా అపరిచితులు అడుగుతున్నా వెంటనే 108కు ఫోన్ చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంతర్ జిల్లా దొంగను పట్టుకున్న గూడూరు ఎస్సై రాణాప్రతాప్, వి.దిలీప్, సిబ్బంది రవి, అనిల్, మంగీలాల్, సుమన్, నాగరాజులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రమణబాబు, సిఐ యాసిన్, ఎస్సై రాణా ప్రతాప్, ఎస్సై దిలీప్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీఎస్ఆర్ ఫండ్ సంస్థతో అభివృద్ధి మెండు

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండల కేంద్రంలో సోమవారం సీఎస్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలో ఐదుకుట్టు మిషనుల సెంటర్లను ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు, ట్రైనర్లు కలిసి లబ్దిదారులకు స్టిచ్చింగ్, కటింగ్, టైలరింగ్ ఉచితంగా నేర్పించి సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మహిళా లబ్దిదారులు మాట్లాడుతూ చిన్నచిన్న బట్టలు కుట్టడానికి దాదాపు 200 నుండి 500 వరకు తీసుకుంటారు. ఈ కార్యక్రమం వలన నేర్చుకొని అడపాదడపా రెండు మూడు రోజుకు కొట్టుకున్న కూలీ గిట్టుబాటు అవుతుందని, జనగామ జిల్లా ఒకప్పుడు కరువు ప్రాంతం దీనిని ప్రత్యేకంగా గుర్తించి నర్మట మండలంలోని మారుమూల తండా వాసులను గుర్తించి ఈ అవకాశం కల్పిస్తున్న సిఎస్ఆర్ సంస్థకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలలో మరో అభివృద్ధి, నూతన ఉరవడిని సంతరించుకుంటుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

వడ్డెకొత్తపల్లిలో ఘనంగా బీరప్ప బోనాలు

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో సోమవారం యాదవుల ఆరాధ్య దైవం బీరప్ప కామరతి లకు బోనాలు కనుల పండువగా జరిగాయి. గ్రామాల్లోని మహిళలు బోనాలు ఎత్తుకొని బీరప్పస్వామికి నైవేద్యం సమర్పించారు. దారి పొడవునా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అలరించాయి. అనంతరం నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఉషాదయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని బీరప్పను వేడుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రదీప్ రావు, వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఈదురు ఐలయ్య, ముత్తినేని శ్రీనివాస్, శ్రీరామ్ సుధీర్, బానోత్ వెంకన్న, కేశబోయిన కుమార్, మల్లికార్జున చారి, దంతలపెల్లి రవి, బండారి వెంకన్న, దంతలపెల్లి ఉపేందర్, బొల్లు ఉషయ్య తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రానికి చెందిన చిట్యాల సోమక్క గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ జయరాలిగా పనిచేస్తున్న గబ్బెట విజయ సహకారంతో అమ్మ చారిటబుల్ ట్రస్టు మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ ప్రతినిధులు రఘు, యకన్న, మృతురాలి కుటుంబ సభ్యులు అనిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా బాబు



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యునిగా మండలంలోని నగరం గ్రామానికి చెందిన చింత బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5,6 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో జరిగిన టిఏజీఎస్ రాష్ట్ర మహాసభలలో బాబును ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పోడు సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం అడవులు, గనులను,అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టే ప్రయత్నాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఆదివాసీ గిరిజనులను ఏకం చేసి ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ఉద్యమాలు నిర్వహించి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

దళితరత్న గ్రహీత నీలం భాస్కర్‌కు సన్మానం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిలో ఆటపాటలతో ప్రజలను చైతన్యవంతులను చేస్తూ, సమాజ సేవలు అందిస్తున్న వెల్ది గ్రామానికి చెందిన నీలం భాస్కర్‌కు దళిత రత్న అవార్డు వచ్చినందున స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహంలో నీలం భాస్కర్‌ను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాల మహానాడుకు చెందిన నీలం భాస్కర్ తనదైన శైలిలో అనేక సేవలు అందించాలని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రచారం చేయడంలో కీలకపాత్ర వహించాలని ఆయన తెలిపారు. భాస్కరు మరిన్ని సేవలు అందించాలని ఆయనను కోరారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు చేపడుతుందన్నారు. మారుమూల గ్రామానికి చెందిన భాస్కర్ ఉన్నత విద్యా చదివి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని, సమాజ సేవలో దళిత బహుజన వర్గాల చైతన్యం కొరకు ఇంకా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బొల్లం అజయ్ మణికంఠ, బిఆర్ఎస్ స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జిమాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మూసిపట్ల విజయ్, మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యకస్వామి గౌడ్, మండల అధ్యక్షుడు వారాల రమేష్, వెల్ది గ్రామ అధ్యక్షులు పెద్దగోని యాదగిరి గౌడ్, జీడికంటి శ్రీనివాస్, ఎడ్ల బాలరాజు, రఘునాథపల్లి బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ రంగు హరీష్, వంగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.